
4470

పల్లెటూరు



సంపాదకులు: దేవీ ప్రసాద్



శ్రీ బూరుగుల రామకృష్ణారావుగారు

గ్రామీణ సాంస్కృతిక మాస పత్రిక

పల్లెటూరు

సాంస్కృతిక మాస పత్రిక

ఖర, మాఘము



సంపాదకుడు

దేవీప్రసాద్

సంయుక్త సంపాదకుడు

రాంచంద్రారెడ్డి



సంగారెడ్డి

15 ఫిబ్రవరి

1952

సాలు చందా రు. 6 విడి పత్రిక అ. 8

'పల్లెటూరు'

(సాంస్కృతిక మాసపత్రిక)

విషయానుక్రమణిక



పల్లెటూరు  సాంస్కృతిక మాసపత్రిక

సంపుటి ౧ | ఖర మాఘము | సంచిక ౪

సంపాదకీయము

దినదినము పెరుగుచున్న ధరలవలన మితిమీరిన లంచగొండి తనానికి దారి తీస్తున్న మధ్యతరగతి వారల జీవితాలు చాల దుర్భరముగా మారిపోవు చున్నవి. ప్రభుత్వ యుద్యోగస్థులకు గుమాస్తాలకు జీతముతో పాటు అలవెన్సులు యిస్తుయున్నప్పటికీ, అంగడి ధరలకు కంట్రోలులేక జీవితావసరాలకు సరిపోవు వస్తువులకు అయ్యే మితిమీరిన ఖర్చుల భారమువలన శరీర మానసిక బలములు సన్నగిలు చున్నవి. తుదకు నైతికాచారాలు గూడ నశించుచున్నవి. పెచ్చుపెరుగుచున్న మార్కెట్ ధరలవలన చాకలి మంగలి మొదలగు గ్రామాశ్రితవృత్తివారలకు యిచ్చే ప్రతిఫల రేట్లు పరిమితి లేకుండా పెరుగుచున్నవి. ఇవిగాక విద్య, వైద్యము, కూలి, వినోదాలు వీటికయ్యే ఖర్చులు ఇంకా యెన్నో యున్నవి. మధ్యతరగతివారి నెలఆదాయము ఈధరల పోటీవలన యెటు మాయమగుచుండునో తెలియదు. పైగా అప్పులు చేసికొని జీవితాలు స్థాయిలేక కాలము గడుపుచుందురు. ప్రభుత్వమువారు తినుటకు యిచ్చే ఆహార వస్తువులపైన కంట్రోలు చేసినట్లు కొనుగోలువస్తువుల ధరలనెందుకు కంట్రోలు చేయగూడదు. పెద్దపెద్ద నగరాలకంటె జిల్లా తాలూకా స్థానాలలోనే పాలుపెరుగు మొదలుకొని పొయిల కట్టెలవరకు కొనుగోలు ధరలు కొండంత పెరిగిపోవుచున్నవి. ఇట్లున్నప్పుడు ఇంక మధ్య తరగతియుద్యోగస్థుల లంచాలు అరికట్టాలంటే యెవరి తరమౌతుంది. నేడుపొట్టతిప్పలుకై పనిచేయుచున్న పోలీసుజవాను పాదానికి తొడిగిన బూటును పైకెత్తి అడుగువేయు బలములేనివాడుగా నున్నాడు- నైతికంగా బ్రతుకదలచుకున్న టీచర్లు పాఠాలుచెప్పే జ్ఞానము వారిమెదళ్లో పనిచేయకుండా యున్నది. ఈ విధంగా ఈ మితిమీరిన ధరలు ప్రేవులు మాడుస్తున్నవి. మధ్యతరగతి వారల జీవితాలు ఈ విధంగా నలిగిపోతూ యున్నవి. జీవిత వ్యవహారములకు ఆధారమైన నాణెములకంటె ప్రాముఖ్యముండిన ధాన్యమానమే మంచి [illegible] యున్నది. ఈ విధానము ప్రస్తుతం చీనావారివలె [illegible] సంగతి తెలియుచున్నది. [illegible] చీనాప్రభుత్వ రాజ్యములో [illegible] ఫ్యాక్టరీయందు పనిచేయుచున్న బాలికజీతము [illegible]. మనదేశములో ప్రాజెక్టుల నిర్మాణములకు పరదేశములనుండి ధాన్యమునుతెచ్చుటకై ధనమంతా ఖర్చుఅగుచున్నది. బావులను త్రవ్వించుటకు రైతు ప్రభుత్వము వారివద్దలనే తాత్కాలిక [illegible] తంటాలు పడుచున్నారు. మధ్యతరగతి యుద్యోగుల జీవితాలు త్రిశంకుస్వర్గములా మారిపోవు చున్నవి. మితిమీరిన ధరలమూలకంగా గ్రామపరిశ్రమలు వృత్తివిద్యలు తలెత్తకుండా పోవుచున్నవి. నూతన ప్రజాస్వామ్య రాజ్యాంగమునకైనా ఇవన్నీ తీర్చబడి మధ్యతరగతివారి జీవితాల భవితవ్యము చక్కబడునని యాశించుచున్నాము.

పల్లెటూరి పడుచు

పల్లెటూరి పిల్లనుజూచి పౌరులెల్ల
పట్ణాలలోలేరు ఈ పడుచుబోలు
యువిదలని కొనియాడ [illegible]
సహజసౌందర్యరాశి, స్వతంత్రవాసి.

[illegible] తెలిసినట్టి [illegible] మేను
నవ్వులొలికించు యామె ముగ్ధ నగుమొగంబు
మాటల మన ఏలాటి మాయలేదు
ఆమె రా పల్లెటూరిలో అందకత్తె.

ముత్యాల [illegible] ముఖము [illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

ఆటపాటలందు [illegible] అమితభక్తి
[illegible] పైన భక్తి
అక్కచెల్లెండ్రపై గలదామె ప్రేమ
అన్నదమ్ములపై గలదామె ధీమ

ఎదిరె చెన్నకేశవులు

అక్కడ - ఇక్కడ

(పల్లె-పట్టణము)

హాలముచేగొని పొలము దున్నియు కలుప [illegible] చేదక్కడ
కలముబలమున కాసులెక్క[illegible] [illegible] పేదిక్కడ॥

కష్టజీవులు కమ్యూనిస్టులు కలసియుం[illegible]డ
కాం[illegible] [illegible] [illegible]దిక్కడ॥

పాలకులు నిజబాధలం[illegible] పాలిత ప్రజలక్కడ
పాలితుల [illegible] [illegible]క్కడ

[illegible] [illegible] [illegible]క్కడ
మిత్ర[illegible] [illegible] [illegible]గిక్కడ॥

[illegible] [illegible] [illegible] [illegible]వారక్కడ
[illegible] [illegible] [illegible]లు[illegible]క్కడ॥

సత్యస్వామ్యముకోరు పాటవాదము చేదక్కడ
నిత్యమును ఇస్లాలు కాసి స్వామిదాసులిక్కడ॥

చొల్లేటి నృసింహశర్మ - కవి
ఉపాధ్యాయుడు - హైస్కూల్, భువనగిరి.

గ్రామసమాజం - పురోహితుడు

రచన: **ధరణికోట శ్రీనివాసులు**

గ్రామాదులలో ప్రజల జీవితావసరాలను నెరవేర్చడం కోసం భౌతికంగా ధార్మికంగా కొన్ని వృత్తులు యేర్పరచబడ్డాయి. అందుకే వేరు వేరు తరగతుల వారు తమ తమ విధులను వృత్తి పర్యాయంగా ఆచరిస్తూవుండడం అనాదినుండి వస్తూవున్న వ్యవస్థ. యిందులో వృత్తి ప్రాధాన్యంగా కళారాధకులుగూడా వున్నారని చెప్పవచ్చు. పౌరోహిత్యం, వర్తకం, వ్యవసాయం, వడ్రంగం, కమ్మరం, చాకలి, మంగలి, భాగవతులు, శారదకాళ్లు యిత్యాది వృత్తులు. ఈవృత్తులలో ఒక్కొక్క వృత్తికి ఓ అవసరమైన స్థానం ప్రజల్లో వుంది. యిన్ని వృత్తులు కలిస్తేనే పల్లెజీవితం సమగ్రంగా జరిగిపోతుంది. సమాజమనే శరీరం సర్వాంగసుందరంగా సౌష్ఠవంగా వుండాలంటే అన్ని వృత్తులవాళ్లు నీతివంతులై పరస్పర సానుభూతి సహాయ సంపత్తి కలిగియుండవలయును. పౌరోహిత్యం ఈ అన్ని వృత్తుల్లోకి చాల ప్రధానమైనది. అతిప్రాచీనకాలంనుండీ [illegible] వున్న [illegible] [illegible] [illegible] అనగా పురోహితుడు [illegible] నేవు [illegible].

క॥ అప్పిచ్చువాడు వైద్యుడు,
ఎప్పుడు నెడతెగక పారు నేరును ద్విజుడున్,
జొప్పడిన యూరనుండుము,
చొప్పడక యున్నట్టి యూరు జొరకుము
సుమతీ.

ఈ పద్యం మనకు ప్రతి గ్రామంలో పురోహితుడుండడం యెంత అవసరమో చెప్తూవుంది. అందుకే పూర్వం మహారాజులు, చక్రవర్తులు, పురోహితులు లేనిది ధర్మం లేదని భావించేవారు. ఒక ఉత్తముడైన బ్రాహ్మణుని యేర్పాటుచేసుకొని ఆస్థానంలో మంత్రులతో [illegible] ఓ స్థానం యిచ్చేవారు. పురోహిత శబ్దార్థం గూడా అగ్రభాగంలో వుండువాడనే చెప్తూవుంది. ఈ పురోహితకర్మ యింతో పవిత్రమైనదిగా వుండి దాన్ని నిర్వహించేవారు సర్వసమర్థులై యజన, యాజన, అధ్యయన, అధ్యాపక దానాదులు షట్కర్మలను నిరంతరం ఆచరించు మహానుభావులు. యిలాంటి పురోహితులకు యినాములుగా భూములు అగ్రహారములు నొసంగి శాస్త్రోక్త జీవికలను నాటి ప్రభువులు [illegible], దానాలు యిచ్చి [illegible] ఆస్థానంలో వుంచు [illegible] [illegible] సమస్తలోకములు సుఖవంతములుగా వుండే అట్టి ప్రార్థనలు సలిపేవారు. దేశ అతిబాధ

వచ్చినా పురోహితుడు ఓగొప్ప రక్షకుడిగా వుండి తన ఆధ్యాత్మిక బలంచేత ప్రజల భీతిని పోగొట్టేవాడు. వీరిఆధ్యాత్మిక బలంచేత చాలావరకు కాలమానముల వ్యవస్థ, దేశశాంతి మొదలైనవి సక్రమ పద్ధతుల్లో నడుస్తూ వుండేవి. ప్రభువుల పరస్పర స్నేహం కోసం, విద్వేషనాశనం కోసం ప్రయత్నం చేసి యుద్ధభయాలు లేకుండా కూడా చేసేవారు. నిజానికి పురోహితుడంటే దేశానికి ఓపట్టుగొమ్మ. ప్రభువుల న్యాయవిచక్షణల్లో కూడా పురోహితుని అభిప్రాయానికే ప్రముఖస్థానం యిచ్చేవారు. బహుశా యిదే పద్ధతి ప్రకారం ముస్లిం ప్రభువుల వద్దకూడా 'ఖాజీ' అనుపురోహితుడు ధర్మనిర్ణయంలో ప్రభువులకు అభిప్రాయం యిచ్చే వాడుకగా వున్నది.

రానురాను ఆధ్యాత్మిక శక్తి క్రమంగా లోపిస్తూ వచ్చింది. అయినా ప్రజలలో వుండవలసిన ప్రముఖస్థానం పురోహితునికి ధార్మికమర్యాదలలో వుంటూనే వుంది. ప్రస్తుతం పురోహితులు రెండు విధాలుగా వున్నారు. ఒకరు గ్రామపురోహితులు; రెండవది రాజపురోహితులు. గ్రామాన్ని ఆశ్రయించివుండి పుణ్యాహవాచనాదులతో శుభాశుభ కర్మలను నిర్వహిస్తూ ఆ ప్రజలచే పారితోషికంగా యిచ్చే ధనరూపమైన లేక ధాన్యరూపమైన రాబడిచేత జీవితం గడుపుకుంటూ వుంటాడు. యిది గ్రామపురోహిత పద్ధతి. రాజపురోహితుడు ధనసంపన్న కుటుంబాల యొక్క మరియు దొరలయొక్క ఐచ్ఛికంగా యెన్నుకోబడిన బ్రాహ్మణుడు. యితనికి ప్రత్యేకమైన కొన్ని విధులుగా సత్కారములు గ్రామ పురోహితునికంటె అధికంగా వుంటాయి.

పురోహితుడు యాచనప్రధానం కాకుండా ధార్మిక కర్మలను నిర్వహించడమే ప్రధానమని తనవిధులను నిర్వహించవలసియుండును. గ్రామసౌఖ్యాన్ని బలపరచడంకోసం పురోహితులు పూజలు భజనలు దేవతారాధనలు ఉత్సవాలుజరిపి గ్రామాన్ని యేదోషాలు ఆవరించకుండా తమ ఆధ్యాత్మికబలంచేత ప్రయత్నం చేయాలి. ధర్మ ప్రపంచం నేడు చాలా లోపించినది, ఫలితంగా ప్రజలలో పాపభీతి అడుగంటి పోయింది. దేశంలో అశాంతి, పాపం, నృత్యంచేస్తున్నాయి. గ్రామానికి ముఖ్యంగావుండే పురోహితులు తమ ఆధ్యాత్మికశక్తిచేత ప్రజానీకం శాంతిమయంగాచేసి గ్రామసీమను స్వర్గధామంగా చేయుదురుగాక.

* * *



ఎన్నికల ఫలితాలు



హైదరాబాద్ 175: కాంగ్రెస్ 93, సోషలిస్టు 11, పీపుల్సు డెమోక్రటిక్ ఫ్రంట్ 42, షెడ్యూల్డుకాస్ట్సు ఫెడరేషన్ 5, స్వతంత్రులు 14, ఇతరపార్టీలు 10.

మెదకు జిల్లా ఎన్నికల విజయము



రామాయంపేట-కాంగ్రెసు

ఈ నియోజకస్థానములో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ లక్ష్మినివాస్ గనేరువాలాగారు శాసనసభకు ఎన్నిక అయిరి. వీరికి పోటీగా నిలిచిన యిద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఓడిపోయిరి.

నర్సాపూరు-కాంగ్రెసు

ఇచ్చట అభ్యర్థిగా నిలిచిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ [illegible] రామారెడ్డిగారు విజయము పొందిరి. వీరు మెదకుజిల్లా కాంగ్రెసు మాజీ అధ్యక్షులు. ప్రదేశ కాంగ్రెసు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు. మెదకుజిల్లా పల్లెటూళ్లకు చిరపరిచిత సేవాపరులు. అకళంకమైన వీరి సేవ ఆంధ్రోద్యమమున వన్నె కెక్కినది. వయోజనవిద్య, హరిజనసేవలో నాయకుడైన వీరి కృషి ఫలవంతమైనది. [illegible] తములు వీరి సొమ్ము. వీరు పోటీగా నిలిచిన సోషలిస్టు పార్టీ అభ్యర్థిని ఓడించిరి.

మెదకు-కాంగ్రెసు

ఇచ్చట నిలిచిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వెంకటేశ్వరరావుగారు విజయముగాంచిరి. పోటీగా నిలిచిన పి. డి. ఎఫ్. అభ్యర్థి, స్వతంత్ర అభ్యర్థులను ఓడింపగలిగిరి. వెంకటేశ్వరరావుగారు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు. ఉన్నతమైన ఆశయములుగలవారు. సహృదయతా సద్భావమున వీరి సేవ గణనీయమైనది.

అందోలు-కాంగ్రెసు

ఈ నియోజకస్థానమున నిలిచిన ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ వెంకటరాజేశ్వర జోషిగారు, హరిజనసీటు శ్రీ లక్ష్మణకుమారుగారు ఎన్నికలలో జయముగాంచిరి. ఒక సోషలిస్టు హరిజన అభ్యర్థి షెడ్యూల్డుకాస్టు అభ్యర్థి తమ డిపాజిట్లను పోగొట్టుకొనిరి. స్వతంత్ర అభ్యర్థి సోషలిస్టు అభ్యర్థి యిద్దరు ఓడిపోయిరి. రాజేశ్వర జోషిగారు మెదకు జిల్లా కాంగ్రెసు కార్యదర్శులు; చేనేత పరిశ్రమాభివృద్ధికి కృషిసల్పినవారు; ఆంధ్ర సారస్వత పరిషత్ సెంట్రల్ కమిటీసభ్యులు; ఆంధ్రోద్యమమునుండి ప్రజాసేవజేయుచున్న ఉద్యమాభిలాషులు.

వికారాబాద్-కాంగ్రెసు

ఇచ్చటినుండి ఇద్దరు శాసనసభాఅభ్యర్థులు కాంగ్రెసునుండి విజయము గాంచిరి. వీరిలో ఒకరు డాక్టరు చెన్నారెడ్డిగారు. వీరు ప్రదేశకాంగ్రెసు సభ్యులు; ఎలక్షను కమిటీ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీకి కార్యదర్శులు.

వీరుపోటీగా నిలిచిన సోషలిస్టు అభ్యర్థిని, ఓడించిరి. కాంగ్రెసుహరిజన అభ్యర్థి శ్రీ అరిగె రామస్వామిగారు విజయము గాంచి, కమ్యూనిస్టు అభ్యర్థిని, స్వతంత్రఅభ్యర్థిని ఓడింప గలిగిరి. ఓడిన ఈ యిద్దరు డిపాజిట్లను పోగొట్టుకొనిరి. శ్రీ అరిగె రామస్వామి గారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శులు. గ్రంథాలయోద్యమ కాలమునుండి ఆదిమాంధ్ర సంఘము పేర హరిజనసేవ కోత్లో పాలు పడిరి.

రాజగోపాలుపేట-స్వతంత్ర

ఈ నియోజకవర్గంనుండి స్వతంత్రఅభ్యర్థి శ్రీ కె. వి. నారాయణరెడ్డిగారు గెలుపొందిరి. ఓడిపోయినవారు కాంగ్రెసు అభ్యర్థి - మెదకుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కె. కృష్ణమాచార్యులుగారు. శ్రీ కె. వి. నారాయణ రెడ్డిగారు యువకులు. విద్యాధికులు. దేశ సేవాభిలాష గలిగి మంచి ఉన్నతాశయములు గలవీరు యువకవిద్యార్థులకే కాక పెద్దలకందరకు మంచి ఆదర్శనీయమైన భావ సంపన్నులు

గజవేలు- పి. డి. యఫ్

డెమాక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థి శ్రీ పెండెము వాసుదేవుగారు. వీరుభువనగిరి వాస్తవ్యులు. నిరంకుశ నైజాం ప్రభుత్వ దౌర్జన్యమును నెదిరించుటకు గాను కమ్యూనిస్టు ఆంధ్ర మహాసభలో జేరి, రజాకారు కాలమున విప్లవమునడిపినధీశాలి. ఈ స్థానమున కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావుగారు (హైదరాబాదు మేయరు) అపజయము గాంచిరి.

సిద్దిపేట-పి. డి. యఫ్

ఈ నియోజకస్థానమున ఫ్రంట్ అభ్యర్థులు శ్రీ గుర్వారెడ్డిగారు విజయము గాంచి కాంగ్రెసు అభ్యర్థి - తాలూకాకాంగ్రెసు అధ్యక్షులగు రాజేశ్వరరావుగారిని ఓడించిరి. శ్రీ గుర్వారెడ్డిగారు నిజాం కాలేజి లెక్చరరుగా నుండి మాజీప్రభుత్వ కాలమున తన పదవిని వీడిన విద్యాధికులు. రజాకారు కాలమున విప్లవోద్యమము నడిపిన చైతన్యమూర్తి. పట్టుదలగల మంచి ప్రజ్ఞాశాలి.

మహబూబునగరం జిల్లా

మహబూబ్‌నగరం-కాంగ్రెసు

శ్రీ పి. హనుమంతరావు గారు కాంగ్రెసు అభ్యర్థులు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్షులు; స్టేట్ కాంగ్రెసు పుట్టిన ప్రారంభమున జడ్చర్లలో సత్యాగ్రహము సల్పిన గాంధీ వాదులు. మహబూబ్ నగరము జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు. ప్రజాహిత కార్యములను కడుపడు యన్యాయములను రూపుమాపి శాంతిని చేకూర్చు సమర్థులు. వీరు ఒక సోషలిస్టు అభ్యర్థిని ఓడించి విజయముగాంచిరి.

షాదునగర్-కాంగ్రెసు

ఈ నియోజకస్థానమున విద్యాశాఖ రివెన్యూ శాఖల మంత్రులగు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు విజయముగాంచి, సోషలిస్టు మరియు స్వతంత్ర అభ్యర్థుల నోడించిరి. శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు మాజీ ప్రభుత్వకాలమున సుప్రసిద్ధ న్యాయవాదులు అడ్వొకేటుగా నుండి, నైజాము ప్రభుత్వకాలమున రజాకారుల కాలమున జరుగు యన్యాయములను ప్రభుత్వమునకు వెల్లడించి,

న్యాయవాదిత్వమునకు రాజీనామ నొసగిరి. రజాకారు కమ్యూనిస్టుల పోరాటమున నలుగుచున్న తెలంగాణాలో ప్రజాహితమునకై పర్యటనలు సలిపి, మాజీ నిరంకుశ ప్రభుత్వమును మందలించి స్వతంత్ర భారత ప్రభుత్వము నకు అండగా నిలిచిన శాంతియుత పోరాటమున పాలొనిరి. ఆంధ్రోద్యమ కాలమునుండి ప్రజా సేవలో పాల్గొనిత మరాజకీయ చతురత్వమున, యరాచకముల నరికట్టుటకు కృషి సలిపిరి. గొప్ప మేధావులు: మంచి కవులుగూడ.

కల్వకుర్తి - కాంగ్రెసు

శాసన సభా అభ్యర్థులు శ్రీ మందుముల రామచంద్రరావుగారు - వైయ్యతుపత్రికా సంపాదకులు; పత్రికారచయితల సంఘాధ్యక్షులు. మాజీ ప్రభుత్వోద్యోగుల యవినీతి పంధాను బయటపెట్టి వైతుకష్టముల విప్పి చెప్పిన యుత్తమ రచయితలు. ఆంధ్రోద్యమమునకు అలంకారము గూర్చిన అభ్యుదయ వక్తలు. తెలంగాణ కమ్యూనిజమునకు కమ్యూనిజాయతీ తత్వమును గనపరచిన గ్రంధకర్తలు. నిశ్చలమైన వీరి నిరంతర ప్రజాసేవా రచనలు హైదారాబాదు రాష్ట్రమున కెన్నలతిన్నెలు.

వనపర్తి - కాంగ్రెసు

శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు శాసన సభా అభ్యర్థులుగా ఈ నియోజక స్థానమునుండి విజయముగాంచి, స్వతంత్ర అభ్యర్థిని ఓడించిరి. సురవరము ప్రతాపరెడ్డిగారు యావదాంధ్రలోకమునకు సుప్రసిద్ధులు. వీరు భాషా సేవకు చేసినకృషి, హైద్రాబాదు తెలంగాణా వాసులు మరవరానిది. యుశేజములగు వీరి రచనలు రాజకీయ రంగమునకు రంగులు దిద్దినవి. అణచబడిన హైద్రాబాదు ఆంధ్ర భావశక్తులను పైకి ప్రజ్వలింప జేసిన ప్రతిభాశాలులు. కవుల కలములకు కార్యమును కల్పించిన కళారాధకులు. గాంధీతత్వము, కాంగ్రెసు వీరి మనోవాక్కాయము. తౌరక్యాంధ్రమును బారదోలుటకు ౨౦ సంవత్సరములు గోలకొండ పత్రికను నడిపిన దీక్షాపరులు. ప్రజావాణి పత్రికా సంపాదకులు. శ్రీ ప్రతాపరెడ్డిగారి బహుగ్రంధ రచనలు ఆంధ్రులకంతా అపేక్షణీయములు.

ఆత్మకూరు మక్తలు - కాంగ్రెసు

శాసనసభా అభ్యర్థిని శ్రీ శాంతాబాయిగారు. ఒక సోషలిస్టు అభ్యర్థిని. ఇద్దరుస్వతంత్ర అభ్యర్థులను ఓడించి విజయము గాంచిరి. సోషలిస్టు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఈ ఇద్దరు డిపాజిట్లు గోలుపోయిరి. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బసప్పగారు పోటీగా నిలిచిన స్వతంత్ర అభ్యర్థిని ఓడించి విజయము పొందిరి. శ్రీ శాంతాబాయిగారు మహారాష్ట్ర బ్రాహ్మణ నాయక కులమున జన్మించిరి. మంచి వాక్పటిమ గలవారు, ధైర్యశాలిని. ఈమె జన్మస్థానము మహబూబ్ నగరము అనిచెప్పుదురు. ఆరోగ్యవైద్యశాలల నిర్మించుటకు ఈమె ఇటీవల బాగా కృషి సల్పుటకు పర్యటన గావించినది. ఉత్తమ ఆశయములుగల వనితా రత్నము.

పర్గి - కాంగ్రెసు

ఈ నియోజక వర్గము నుండి శ్రీమతి షాజహాం బేగముగారు శాసనసభకు ఎన్నుకోబడిరి.

నాగరకర్నూలు - స్వతంత్ర

యీ నియోజకవర్గమునుండి ఇద్దరు శాసనసభా స్వతంత్ర అభ్యర్థులు విజయముగాంచిరి. శ్రీ బ్రహ్మరెడ్డిగారు మహబూబునగరం జిల్లా

కాంగ్రెసు కార్యదర్శిగారిని ఓడించి యెన్నిక గాంచిరి. నిమ్నజాతి స్వతంత్ర అభ్యర్థి శ్రీ రామస్వామిగారు సిద్ధాంతాలుకాస్త అభ్యర్థిని ఓడించి గెలుపొందిరి. నిమ్నజాతుల సమాఖ్య ఇద్దరు అభ్యర్థులు డిపాజిట్లు పోగొట్టుకొనిరి.

శ్రీ బ్రహ్మరెడ్డిగారు నాగరకర్నూలు తాలూకాలో ఇటీవలనే మంచిపేరు సంపాదించిరి. వీరు బయటనుండి హైద్రాబాదు రాష్ట్రమునకు వచ్చిన కొత్తకాపులు. మంచి సేవాతత్పరులు. ప్రజాసేవ కనువగుప్రతిపనిని పట్టుదలతో చేయువారు. శ్రీరామస్వామిగారు హైద్రాబాదు వాస్తవ్యులు. శ్రీ భాగ్యరెడ్డిగారి పంథాలో నిమ్నజాతి యుద్ధరణకు పాటుపడుచుండిన యువకులు. భాగ్యనగర్ ప్రెస్ నడుపుతూ. ప్రజాసేవకు పాటుపడుచుండువారు.

కొల్లాపురము-పి. డి. ఎఫ్

యీ నియోజక వర్గమునుండి డెమాక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థి అనంతరామచంద్రారెడ్డిగారు ఒక కాంగ్రెసు అభ్యర్థిని, ముగ్గురు స్వతంత్రి అభ్యర్థులను ఓడించి విజయము గాంచిరి. శ్రీ అనంతరామచంద్రారెడ్డిగారు కొల్లాపురప్రాంత వాస్తవ్యులు. మంచి దీక్షాపరులు. అన్యాయములను అరికట్టు శక్తికలవారు. వీరి సహచరుడు ఒక బ్రాహ్మణుడు నిజాంగారు కాలమున మహబూబునగరము జైలునుండి చంపబడెను. అనంతరామచంద్రారెడ్డి రైతు సౌఖ్యానికి పాటుపడువారు. మాజీ నిజాముప్రభుత్వ కాలమున జరుగుచుండిన అన్యాయములకు రోసి ఆంధ్రమహాసభ నిస్తు సంస్థలో చేరిపోయిరి.



ఉత్తరాలు



రచన
'మూర్తి'

['మూర్తి' వ్రాసిన ఉత్తరాలలో విప్లవ మూర్తీభవించి కనుపిస్తుంది. పేదల పక్షం వైపు తొంగిచూసేయ [illegible] విజ్ఞానవంతుడైన మధ్యతరగతి యువకుడు, విద్యాభ్యాస సహచర్యము [illegible] మారాన ఉన్నత విద్య నభ్యసిస్తున్న ధనికుడైన స్నేహితునికి తన [illegible] వేదన వ్రాశాడు. పేదవారిని శాశ్వతంగా అణచి వుంచడానికి ధనికస్వామ్యం వేసిన పునాదులను చరిత్రగా చిత్రించాడు" అన్న శ్రీ దాశరధి, 'మూర్తి' ఉత్తరాలు సాహిత్యంలో [illegible] అన్నాడు.

మూర్తిగారి లేఖలను 'స్పుటూనిక్' ద్వారా పాఠకలోకానికి పరిచయం చేస్తున్నాము.

—సంపాదకుడు]

మిత్రమా! [illegible] -

నీవు క్షేమంగావున్నావని తలుస్తాను. క్షేమానికేం లోటుంది? ఎలాగనా వుంటావు. అక్కడ [illegible] మంచు [illegible]. ఏం కొరత? [illegible]. మరి నా క్షేమ మంటావా?

[illegible] నా [illegible] మా [illegible] వుంది. [illegible] పల్లెల [illegible] స్త్రీ [illegible] కుమిలి కుళ్ళిపోతుంది. అతని [illegible] వలె దిక్కు, మొక్కు లేకుండా పోతుంది. [illegible] పేదవారు, [illegible] మేధాశక్తిని కూడా వ్యర్థంగా [illegible] విద్యార్థుడు. [illegible] నా విషయమే ఆలోచించు. నేను [illegible] రూపంలో ఉన్నతవిద్య [illegible] పడిపోయాను? [illegible] ఎందుకని [illegible]? నీవు [illegible] మేధావివా? [illegible]. నేను నిర్భాగ్యుణ్ణి. [illegible] విశ్వవిద్యాలయంలో Fans [illegible] చదువుకుంటున్నావు. [illegible] భోజనంచేసి సౌఖ్యమైనంత [illegible] లో [illegible] మని [illegible] లో పడుకుంటాను [illegible]. కూడుకురాదు. హృదయం [illegible] తూ వుంటుంది. [illegible] అలానే చూస్తూ ఆలోచిస్తుంటాను. [illegible] దోమలతో [illegible] గుండెయము [illegible]

వచ్చి [illegible] దోమలు. ఎంత [illegible]. [illegible] యుద్ధనులు, [illegible] వచ్చిన [illegible] చింపు వస్తుపోతుంది. కాని [illegible] అంతలో వస్తుంది. [illegible] అనుగ్రహం [illegible] మా [illegible]. రాత్రి [illegible] నిద్రపోతాను. [illegible] నిర్వీర్యత్వము. [illegible] కాలు [illegible] కాలు [illegible] తాను [illegible]. [illegible] నేను [illegible] పోలేము. కాని లోకం మా [illegible] గుర్తించదు. నాకు [illegible] రెండు [illegible]. వాటికే కేవలం మా [illegible] మాత్రమే [illegible] టూను. నల్లగా మాసిపోయి వాసన వెదజల్లుతున్న [illegible] దానిని [illegible] కుంటాను. గ్రామమంతా తిరుగుతాను [illegible] పిల్లవలె. ఎవరిని [illegible] వేదంగాను. ముఖం [illegible] మాట్లాడుతాను. మొహం [illegible] పరిహాసిస్తారు. [illegible] సంఘం, మూకీకాలవ. [illegible] చిస్తే మీతోపాటు భారతదేశంలో [illegible] గీత, సాహిత్యాలు మేము అభ్యసించాము కదా! [illegible] వుండి మనుష్యుల [illegible] వుంచడానికి మీ కెవ్వరు అధికారమిచ్చారు? భగవంతుడంటావా? మిమ్ము [illegible] మనుష్యులను సమంగా బుద్ధిజ్ఞానాలతో సృష్టించిన భగవంతుడు సర్వం మిమ్ములనే హరించమని చెప్పడు. ఇది సృష్టివైపరీత్యం కాదు. ఇది కేవలం మానవనిర్మిత మైన కట్టుబాటు. ఇది మా శుష్కజీవులయొక్క

శాంతికి పర్యవసానం. మేమందరమూ ఒక్కమాటు మానవులను చేతబుచ్చుకుని కోతులవలె బయలుదేరామూ అంటే మీరంతా ఒక్క త్రుటిలో సమసిపోరూ! మీరూ మేమూ ఒక్కమాత పుత్రులమే. మీకెందుకు అతిరాజభోగము ? మాకీ దాసత్వం దేనికి ? మీరు కూర్చునేవారూ మరి మేము ఉపచార్యాలు చేసేవాళ్లమూనా ? మీరు గుఱ్ఱంమీద స్వారిచేస్తూవుంటే మేము మీ గుఱ్ఱం వెనకా ? మాకీనీచప్పు బతుకు ప్రసాదించిన అవ్యక్తి ఎవరో బయటపడాలి. మీవన్నీ తప్పులే అంటారేమో. అవును అదీ నిజమే. విశాలభూతలంలో ఒకరికే స్వర్గభోగం అనుభవించాలని, మాయీ లోకానికి, నూటికి లేక వెన్నునంటిన కడుపుతో. [illegible], కలుషితస్థానికి గుడలేకుండా [illegible] ఆధారం లేదు. [illegible] కష్టములను మేము చేసినా, మేము [illegible] భవించినా మాకు కడుపునిండా కూడు లేదాయె. నా యిల్లు నీకు తెలుసును కదా! [illegible] యుం. [illegible]. గబ్బిలములకు [illegible]. మరిగియిల్లో ? అయిదు అంతస్థుల మేడ. [illegible] చందమలకు [illegible] పక్కనున్న [illegible] లోకవచ్చే అవసరం లేదు. [illegible] నిశ్చయమైన మానవునికి శాంతి [illegible] నాయింట్లో. ప్రకృతిశోభ నాయింట్లో. ఎన్ని [illegible] నాలో నిద్రించావా ? లేదు, [illegible] లేదు. [illegible] లో పడుకున్నావు కదూ ? నిద్దా ముసుగెట్టుకొని, ముసుగులోని వెచ్చదనంలో నీ పడలు మరిచేవాడివికదూ ? మరిమేమో, మరి మా శరీరమూ చలికి, నానకు [illegible] పోతుంది. మాకు దోమ తెరలులేవు. కాని దోమలుజాస్తి. 'నీ కెల నిద్రపట్టుంగో. కాని దోమలు పీక్కుతింటున్నాయి' అన్నావు నాతో ఒకతూరి తెలుసా ? నీవు కష్టపడే దోమతెరను కూడా రంధ్రాలుండడంవల్ల రెండు మూడు [illegible] పడివేశ్తాయి. కాని మరిమేమో తలనుంచి కాళ్ళదాకా ముసుగు పెడతాము. ఇక ఎక్కడి [illegible]. ఒకటి రెండు వచ్చినా ఉక్కపోతకు చపోతాయి.

మాయింట్లో గబ్బిలాలులేవు. అపవిత్రస్థలం. మనాయిలో దేవాలయము. భగవంతునికి నివాసస్థలము. అందుకే మాయింట్లోకి వస్తాయి గబ్బిలాలు. మాఇంటి [illegible] కూడా మీధనికవర్గానికి లేదు. [illegible] సమీపించి కూడా ఓ [illegible] ఆశ్రయమిస్తావు [illegible]. మీ [illegible] హృదయులు. [illegible] మెత్తు [illegible] అనాకాను [illegible]. అబద్ధాను మీ వీ[illegible] మీదవు [illegible] తెలుసా ? మీ శరీరాల [illegible] కంటే సుకుమారాలు. మరి హృదయమో నల్లరాతిబండ. మీరు [illegible] ఉదయమే [illegible] మేమెట్టి ? [illegible] ఆలోచించు. అది మా బీద హృదయంను [illegible], కన్నులనుంచి ప్రవహించిన [illegible] బిందువులు, అని మా కన్నీటిధారలు.



శ్రామిక పథిక సహోదరా!

న్నా!
కూలన్నా
తెల్లారు గట్టనే
ాలికోడి కూతకే
లుగూ పార
బజాన పెట్టి
కిచిపోతావ్
బగబా
కిచిపోతావ్

... ...

దుజడిలో
తిత్వరలో
సిపాపను
న ఒడిలో
ెత్తుకొని
ిత్తిన కూటి
కట్టపెట్టుకొని
క్ టక్, మని
న మెట్టెల
స్వని
వళిస్తూ
వస్తోంది
ి అర్థాంగి

... ...

ిలయకాల
రుద్రునిలా
నర రక్తం
శేత,
రక్తం
అరుణారుణ
రక్తం
త్రాగు
విలయకాలపు
కలకత్తా
మహా కాళిలా
నీ చెమటకు
దప్పిగొని
నీ తలపై కెక్కి
విలయ తాండవం
ప్రచండ భానుడు
చేస్తుండగా

... ...

చెట్టుక్రింద
గుడ్డ ఉయ్యాల్లో

"జయ"


అన్నం పున్నం
ఎరుగని
పసిగాయం
ఆకలిబాధకు
ఆగలేక
యేడ్చి యేడ్చి
సొమ్మసిల్లగా

... ...

అన్నా
వంటికి
చాలీ చాలని
బట్టకట్టి
గుక్కెడు గంజికి
అల్లాడుతున్న
అన్నం పున్నం
ఎరుగని
అమాయక
ఆ
ప్రేవుల
మొకాలకించక
నీవు
నిర్మించిన
మహల్
క్రిందంతస్తు లోని
నల్లలాగా
అతిస్పీడ్ గా
నీ స్వేద
కాదు, లేదు.
రక్తం
శేతరక్తం
నీ
అరుణారుణ
రక్తం
కాల్వలయి
ప్రవహిస్తుండగా
మృష్టిని
త్రవ్వుతావ్
మోస్తావ్
మోయిస్తావ్
ఇంతచేసినా
చివరకు
నక్కుగుక్కెడే
అంజలినీకు,
ఒక్కటేగుక్క

శ్రామిక పథిక సహోదరా

కాని,...కానీ,
... ...
అన్నా
నీ కష్టానికి
తగినకూలి
లభిస్తుంది.
నీ వంటికి
పూర్తి బట్ట
నీ కడుపునా
నిండా అన్నం
దొరుకుతూంది.
ఇక,
దున్నేవాడిదే
భూమవుతూంది.
ఇక
కష్టజీవికే
సుఖం.
సౌఖ్యం.
అందం
ఆనందం
పరమానందం.
....
అన్నా
అధైర్య పడకు
పోతున్నాయ్
పోతున్నాయ్
సోమరిపోతుల
సాహుకార్లూ,
దుండగీండ్ర
దౌర్జన్యాలూ
పోయాయ్
పటాపంచలయి
పారిపోయాయ్,
పీలి పోయాయ్.
అమాయక
వనితల
శీలం
సైతం
దోచే
కామాంధులు
ధర్మాసనే
క[illegible]లానికి
ఏ గాక
తప్పదు,
సరిగాక
తప్పదూ
... ...
అన్నా
ఓ, కూలన్నా
ఓ, కూటికి
కరవైనన్నా
ఓ, పేదన్నా.
ఇక చాటు
నీ,
ప్రతిభ,
చాటు
నీ, దీక్ష
చాటు
నీ, సహకారం
చూపు
నీ, సహకార బలం
చూపు
నీ, సహకార శక్తిని.
ఇది
సహకార శక్తినీ,
సహకార బలాన్ని.
ఈ శక్తి
అచంచలమైందనీ,
ఇది
ఒక సవ్యశక్తినీ
ఇది
ఒక ప్రవాహమనీ
ఈ, ప్రవాహానికి,
కోటలు, పేటలు.
అడవులూ
అడ్డంకులుగావని,
చాటు
నీ శక్తిని
ప్రజాశక్తిని
చాటు, అన్నా
ఇక చాటు.



కొత్త చీనాలోని జీతములు

శ్రీ సురేశ్ రాంభాయ్



1951 అక్టోబరు 1 వ తేదీన చీనాలోని ప్రజాతంత్ర రాజ్యాంగ ప్రారంభమునకు రెండవ వార్షికోత్సవము జరుపబడినది. చీనా సర్కారువారిని అభినందించుటకై భారత దేశమునుండి ఒక మైత్రేషి మండలి పంపబడినది. దానికి నాయకుడు పండిత సుందర్‌లాల్. అతడు మండలితో తిరిగివచ్చి పత్రికా విలేఖరులతో ఇట్లు చెప్పెను.

కొత్త చీనాలో జీతములు కాగితపు నాణెముల రూపమున ఇవ్వక గింజల రూపమున ఇచ్చెదరు. మేము కొన్ని ఫ్యాక్టరీలు చూచితిమి. పనిపాటలు తెలిసిన మోటు కూలివానికిని, అక్కడి మిల్లు మేనేజరునకును కూలి రేటులో పెద్ద తేడా లేదు. కొన్నిచోట్ల మూడు రెట్లును, మరి కొన్నిచోట్ల ఎనిమిది రెట్లు వ్యత్యాసమున్నది.

ఒక బిస్కటు ఫ్యాక్టరీలో పనిచేయు ఒక బాలిక, పనిపాటలు తెలియనిది, నెలకు [illegible] యూనిట్లు సంపాదించుచున్నది. (ఒక యూనిటు, ఒక రూపాయి రెండు అణాలకు సరిపోవును.) అక్కడి ఫ్యాక్టరీ డైరెక్టరుకు [illegible] యూనిట్లు దొరకును. విశ్వవిద్యాలయంలోని వైస్‌చాన్సలరు, బంట్రోతునకు గల తేడా కూడ ఇంతే. గవర్నమెంటు డిపార్టుమెంటులలో గొప్ప ఉద్యోగి జీతము 350 యూనిట్లు, చిన్న నౌకరు జీతము 150 యూనిట్లు. చీనా పబ్లిక్ ప్రెసిడెంటు మావ్-సే-టుంగు అనువానికి జీతము మన రాష్ట్రపతి జీతములో [illegible] వ వంతు. కనుక వేషభాషలను బట్టి ఫలానావాడు కూలివాడు అని, ఫలానావాడు మేనేజరు అని ఫలానావాడు వైస్‌చాన్సలరు అని తెలిసికొనజాలము.

పండిత సుందర్‌లాలు వివరముగా చెప్పిన విషయములను మిగిలిన సభ్యులు అందరు సంతోషముతో ఆమోదించిరి.

విచిత్రమేమనగా గవర్నమెంటు నౌకరులు అందరకు వారివారికి కావలసిన వస్తువులు సప్లయి చేయబడును. అనగా వారికి అన్నము, బట్ట, ఇల్లు, మందులు సప్లయి చేయబడును. అంతేగాక పిల్లలకు చదువు మొదలగునవి ఉచితముగా ఇవ్వబడును. ఇవి గాక వారికి ఇతర ఖర్చులకు గాను నెలకు పదనో, ఇరువదియో రూపాయలు నగదుగా కూడ ఇవ్వబడును. కమ్యూనిస్టు పార్టీ సభ్యులకు అందరకు తప్పక ఈవిధముగానే ఇవ్వబడుచున్నది. అదే సేనలోని అత్యధిక భాగము సైనికులకు కూడ ఈ పద్ధతియే నడచుచున్నది. అంతేగాక ప్రతి సైనికుడు నిత్యము 7 గంటల కాలము పొలము పనిగాని, మరియొక కాయకష్టము గాని తప్పక చేయవలెను. కనుక అతనిని పోషించుట సర్కారువారికి బరువు కాదు.

మన దేశ పరిశ్రమలలో మోటు కూలీలు ఎంతెంత తెచ్చుకొనుచున్నారో ఈ క్రింది వివరము చూపుచున్నది.

1. బొగ్గు గనులలో	నెలకు	400	కట్టీల గింజలు
2. రైల్వేలలో	,,	400	,,
3. బట్టలమిల్లులలో	,,	310	,,
4. తంతి టపాకచేరీలలో	,,	[illegible]0	,,

(ఒక కట్టీ అనగా 1.1 పౌనులు లేక [illegible] తులములు)


మన [illegible] 40 కట్టీల గింజలు అనగా సుమారు 25 రూపాయలు. సర్కారువారు కడజాతి కూలీలకు నిర్ణయించిన కూలీపటల [illegible] బ్రతుకవచ్చును. చదువుకొనిన కూలివాడు 70 కట్టీల గింజలు తెచ్చుకొనును. అనగా సుమారు 50 రూపాయలు. ఒక శాస్త్రజ్ఞుడు అనగా ఒక ఇంజనీరు అనుకొనుడు. నెలకు 170 కట్టీల గింజలు అనగా 150 రూపాయలు తెచ్చుకొనును. ఇది అన్నిటికంటె గొప్ప జీతము. పెద్ద ఉద్యోగులకు [illegible] సౌకర్యములు, [illegible]. అనగా [illegible] వైద్యసహాయములు ఉచితముగా జరుగును. ఈ మొదలగునవి.

కొత్త చీనాలోని విశ్వవిద్యాలయములో ఒక ప్రొఫెసరునకు నెలకు [illegible] యూనిట్లు [illegible] కట్టీల గింజలు అనగా [illegible] లేక 350 రూపాయలు జీతము వచ్చును. వేరువేరు ప్రాంతములలో [illegible] నెలకు [illegible] రూపాయలు. మన దేశములో [illegible] నెలకు 1000 రూపాయలు. కేంద్రప్రభుత్వ మంత్రులకు నెలకు

(తరువాయి 16వ పేజీ)



రభస



శ్రీకోట శ్రీనివాసరావు

2

(గత సంచిక తరువాయి)

శివప్రసాదును చూస్తుంటే నా మనస్సులో అప్పటివరకూ ఇమిడి ఉన్న పూర్వ తెగిన సంబంధించిన ద్వేషము, కోపము నా హృదయములోనుండి ఓ మూలకు ఒదిగి అణచబడినాయో లేక అంతర్ధానమయ్యాయో గాని ఈ దైవసంకల్పిత త్యాగమూర్తి కనిపించలేదు. కాని భవిష్యత్తులో కూడా కనిపించకుండా ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఉంటా. నిజంగా ఆ నానిస్సహాయ స్థితిలో అతడు చూపిన ధైర్యమూ, సాహసమూ నా శక్తిగాని భయాందోళనలతో ముంచెత్తి ఆనందపరవశురాల్ని చేసింది. ఆ చీకటిలో అతని వాగ్ధాటి నా మనస్సును విలవిల లాడించింది. మరీ ముద్దుగా విడమరిచి చెప్పాలంటే మూగను చేసింది. అనుకోని విధంగా హాలు ముందు పెట్రోలు అయిపోవటం, నేను పడిన అవస్థ, ఆ తాగుబోతు చేసిన అఘాయిత్యం ... ఇంతలో దేవుడిలా వచ్చి చూపిన సాహస చర్య. అబ్బ... ఆ సుందర మనోహర దృశ్యం ఇంకా నా నయనగోచరమవుతూనే ఉంది.

ఈ నా ఆనంద ఘట్టాన్ని చెప్పటానికి మీకు విసుగు పుడుతోంది గదూ... ? పుట్టకుండా ఏం చేస్తుంది...! దుఃఖమూ సుఖమూ ఎరుగని నా జీవిత చరిత్రలోని ఒక ప్రకరణాన్ని చదువుతూంటే మీ మనస్సు విశ్రాంతిగా గాని, జాలిగా గాని పోయి రావాల్సిన వారేమీ కాదు గదా ... ! లేకపోతే పిచ్చి ఆసుపత్రిలో చేరేటంత పిచ్చివాళ్ళు కావాలన్న మాట మీరు.

సరె సరే...! మీకు ఇప్పటికైనా నా పరిచయం ఏర్పరచ ప్రయత్నిస్తా. మా నాన్న రైల్వేశాఖలో ఓ ఆఫీసరుగా పనిచేస్తూంటారు. మా దేశంలో మాకు చాలా భూమి ఉన్నదంటారు. పంటలూడి గాని, మా నాయన జీతం మీద గాని వచ్చే డబ్బుతో మేము తిన్నంత తిని, ఒకరికి పెట్టావచ్చు. పారేసినంత పారవేయనూ వచ్చు. అదీగాకుండా నేను మా వాళ్లకు ఒక్కతే సంతానం గాబట్టి మా అమ్మ నాయనా కూడా నన్ను అతిగారాబంగా పెంచారు. నేను ఏది కోరినా తక్షణమే అది సమకూరేది.

మేముంటోటం మాచేపల్లిలో. నేను తెలుగుమగా... తెలుగుగా తెలివితేటలు. ఎప్పుడూ మా కాలేజీకే కాలేజీకి అగ్రస్థాయిలో అవుతుంటాను. అభినవాత్మనైన మోడర్న్‌లో అలంకారాల మీద ఉన్న ఆసక్తి, చదువులో ఉండో లేనో నాకు తెలియదుగాని, ఎవరికి ఇష్టమున్నా సరే చూచుకొంటే నేను చదువుతున్నానని అనుకుంటాను. మా నాన్నగారు కూడా ఆ ఆఫీసరు కనుకనే, మా అమ్మగారి పూజాపునస్కారాలకు మురిసినా కొద్దిగానో గొప్పగానో వాత్సల్య సంప్రదాయాలకు విముఖుడు మాత్రం కాకుండా అవలంభిస్తు వచ్చాడు. ఇంతటితో నా ఈ ప్రస్తావనను కట్టిపెట్టి ముందుకథకు పోదాం.

సినిమాకి రెండు టిక్కెట్లు తీసుకొన్నాడని అతడు చెప్పగానే నాకు భలే అనుమానం వేసింది. అతని సౌశీల్యాన్ని గురించి నా దృష్టికి అతడు నవమన్మథుడల్లే కాంచినాడు. నవ్వు, నవ్వుకు తగిన ఎత్తు. తుమ్మెద రెక్కలవంటి రెప్పలు, ప్రజ్ఞ విశాలమైన నయనద్వయముతో ఒప్పు సుందరమునకు పరియగు ముక్కు, నోరు. మాటలాడలేకే, మన్మథుడు ఇతని కన్నా అందగాడా అనే సంశయం కల్గవచ్చు. ఏ స్త్రీ కైనా అటువంటి భర్తను మనసారా కోరుకుంటుంది. అందుకే, అంటే మా సినిమా ప్రోగ్రాం అయిన తర్వాత నా ప్రోద్బలం మీద శివప్రసాదు మా ఇంటికి వచ్చినప్పుడు అతన్ని చూచి మా నాయన "ఏమండీ, ఏరెవరమ్మా?" అని అడిగినప్పటికీ నాకు తగని సిగ్గు జనించింది. ఓ అపూర్వమైన సిగ్గుతెర నా కండ్లముందు తెర ఆలముకొని చెప్ప అశక్యమయిన ఏ ఆనందాన్ని చేకూర్చింది. తన ఫస్టు పూర్వోత్తరాలం. ప్రస్తుతము తాను చేయుచున్న ఆఫీసు చెప్పి నన్ను ప్రసాదు ఈ ఆనంద సాగరపు మధ్యనుండి ఒక ప్రక్కకు లాగవలసి గాడు. మా నాయన, ముఖ్యంగా నా యొక్క బల

ంతంమీద ఆరాత్రికి మా ఇంట్లోనే భోజనం చేసి వెళ్ళాడు.

మా నాయన ప్రసాదును చూచి మనస్సులో ఏమన్నా సంతోషాన్ని పొందాడో లేదో గాని మా అమ్మ మాత్రం అతని వినయ, విధేయతలకి సంతోషించటం ఆమె మా వంట మనిషితో అన్న మాటలే తెల్పుతాయి. ఇక నా విషయంలో వేరే ప్రత్యేకంగా చెప్ప నవసరం లేదనుకుంటా. క్రమ క్రమేణా నా మనస్సు ప్రసాదునందు ఆకర్షింపబడింది. ఏ రోజున సాయం సమయాన ప్రసాదు సహజ మందహాసంతో ప్రత్యక్షమయ్యాడు. ఆ సాయంత్రం పాతాళభైరవి పోగ్రాంలో వచ్చాడని అతని మాటల ద్వారా తెల్సింది. పరేవని మళ్ళీ మావాళ్ళనాన్నె పిలిచారు. ఒకసారి అనుభవం పొందిన తాంబూలం బట్టి టిక్కెట్లింకా పెట్రోలు పోసుకొని బయలుదేరాం ఉత్సాహంగా. సాగర్ టాకీసుకు వచ్చేటప్పటికి ఇంకా కొంత కాలం పట్టి గాంధీ సామ్రాజ్యంలో కూర్చుని మా కిప్పటివి అన్నీ పూర్తి చేశా. తర్వాత అమ్మ ఫీకరు కని బయల్దేరి చివరకు హాలువద్దకు వచ్చి టిక్కెట్లు తీసుకొని హాలు లోపలకు వెళ్ళాం. సినిమా జరుగుతుం డగా నా నాలోమానం కదిలించి ఆయన వెళ్ళా. ఈ విషయం చెప్పవలసి వస్తే ఏనాడూ ఈ నా జన్మలో పొందనంత సిగ్గును పొందాను.

ఈ మాట వినేటప్పటికి ప్రసాదు ఒక్కసారిగా ఉలిక్కిపడి నన్ను రెండు చేతులతోనూ పక్కకు త్రిప్పుకొని కండ్లలోకి తీక్షణంగా చూచాడు. తర్వాత పెద్ద నిట్టూర్పుతో చల్లగా నన్ను విడిచేశాడు. ఆ నిట్టూర్పు నన్ను పశ్చాత్తాప కంపిత చేసింది. ప్రసాదు రెండు నా రెండు చేతులలో నిమురుతూ నా హృదయానికి హత్తుకొని "పగలావ్" అంటూ దీనంగా అతని కళ్ళల్లోకి చూశా. ప్రసాదు తనతత్వాన్ని వెంటనే నిగ్రహించుకొని "అప్పుడే... కదూ!" అని ఆశ్చర్యాన్ని ప్రకటించాడు. నేను సిగ్గుతో తల వొంచుకున్నాను. సినిమా అయిన తర్వాత సుఖంగానే ఇద్దరమూ కొంతసేపటికి ఇంటికి చేరాం. ప్రసాదు మా ఇంట్లో ఉన్న ఆ రెండు రోజులూ నా తీరును బట్టి నేను భయపడిపోయా. నాలుగు మూడవరోజు అతని మాటలను బట్టి నా భయం కలగా పంచలు అయిపోయింది. నా మనస్సు కొంచెం కుదుటపడింది? "విమలా! ఎందరెన్ని ఆడిపోసుకొన్నా నిన్ను దిక్కులేని పక్షిగా ఈ దీనావస్థయందు విడిచి పోజాలను." అంటూ మనసారా కౌగిలించుకున్నాడు. నెమ్మదిగా అతని కౌగిలిని తప్పించుకొని అతని నుద

బుగ్గలకు నా పెదవులకు చేర్చి "ఈ దానికి అంత కంటె వేరే కోరతగ్గది మీ సాన్నిధ్యమందు లేదు" అంటూ అట్లానే ఉండిపోయా.

ఈ సంఘటన జరిగిన పదిరోజులదాకా ప్రసాదుమా ఇంటికి రానేలేదు. నా గర్భిణిసంగతి తెలిసి మా అమ్మా నాన్నా నెత్తీనోరూ కొట్టుకున్నారు. మళ్ళీ నాలో నిరాశ ఆశ్రయాన్ని పొందింది. నిరాశతో పాటు భీతిగూడా కల్గి నన్ను ఎప్పటికప్పుడు ఊగించి వేసింది. ఒక్కొక్క సమయంలో ప్రసాదు నన్ను అన్యాయం చేస్తాడా? అనే ప్రశ్న జనించేది. అతడు అంత విశ్వాస ఘాతకుడు మాత్రం కాలేదని హృదయంలో ప్రతి ధ్వనిస్తోంది. గాని ఒక్కొక్క సమయంలో అతడు అన్యాయం చేసేనా అనే ఆలోచన కలిగేటప్పటికి నాకు ఈ దేహం విడిచి పెట్టాలని అనుకొని కల్గు తోంది. చివరకు నా జీవితం ఎట్లా పూర్తి అయ్యేది నా మనస్సుకు అంతుబట్టని విషయం. ప్రతిమనిషి కర్మను మాత్రమే బాధ్యుడనీ, ఫలానికి మాత్రం బాధ్యుడు కాడు అన్న వేదాంతం ఉపదేశాలు. ప్రతివ్యక్తి తన కర్మకు అనుగుణంగా లభించే ఫలానికి తప్పకుండా బాధ్యుడే అవుతాడు. అందుకే ఈ నా పాపకర్మకు ప్రతిఫలం మంచిగా వస్తుందనే నమ్మకం నాలో అవశ్యకూడా కలుగుట లేదు (పశేషము)

(తరువాయి 14వ పేజీ)

!... సహాయం. చీనా విప్లవ సర్వాధ్యక్షుడైన మావో-సే-టుంగ్ తన సుమారు ... మాసాయిలు.

భారత స్వరాజ్యంగా రాష్ట్రపతికి వచ్చిన నెల జీత మునకు సమానమే చీనా సర్వాధ్యక్షుడు తెచ్చుకొనుచున్నాడనగా అక్కడి నాయకులు ఎంతటి నిస్వార్థంగా చూడుడు. అక్కడిక్కడ జాతి నూతి ... ఆదాయం చీనా సర్వాధ్యక్షుని ఆదాయములో ... మాత్రమే. ఇక్కడ మనగతి చూడుడు, ఎంత విచారకరము. అక్కడ చీనాలో పదవులకసు ... చాలకున్నవి. మనది తలక్రిందు. అక్కడ పాలకులకు ఆడంబరము ఎక్కడ కనబడలేదు. ఆ కొత్త రాజ్యాంగం ప్రతి మూడు సంవత్సరాలు అయినదో లేదో! అక్కడి నాయకులు చీనాను సర్వసమృద్ధ రాజ్యముగా చేసిరి. పూర్వము మా దేశము అన్నముకొరకు చేతులుచాచి బిచ్చమునెత్తుకొనేది. ఇప్పుడదే పరదేశములకు బిచ్చము వేయుచున్నది.

ఇండియా గవర్నమెంట్ వారింక కమిషను వారు ఈ విషయము ఆలోచనయే చేయుటలేదు. భవిష్యత్తులో లెస్సగా ఆలోచించి నిజమయిన ప్లానులు వేయుదురుగాక

(ఆంధ్రహరిజన్ సౌజన్యముతో)

వేంకటేశ్వర శతకము

ఈ శతకమును శ్రీ కిషన్ ప్రసాదు గారి వంశీయులున్న పూర్వులు, ఖ్యాతి గడించిన శ్రీ చందూలాల్ బహదూర్ గారి అలువాల గ్రామమున వేంకటేశ్వరాలయమున శ్రీ- హారిపురం రామయ్య గారిచే చెప్పబడి శ్రీ వారిచే 116-0-0 రూకలు, (౧) ఒక శాలువ బహుమానము పొందినవి. కవిస్థానము- వేములఘట్టు, సిద్దిపేట తాలూకా. అముద్రితము. యింకను సిరి శతకలనేకములుగా అముద్రితములే. వానిని సేకరించి మున్ముందు ప్రచురింప బడును.

సీ॥ శ్రీరమణీమణి చిత్త సారంగ
సారంగవరద శశ్వత్ప్రతాప
తాపసస్తవ వంద్య దనుజకోటి విరామ
రామావరజ కృష్ణ శ్రీ ముకుంద
కుందకుట్మల దంత గుణ సద్గుణవిశాంత
శాంతమనోఘ విశ్రాంత విభవ
భవ పాకశాసన ప్రముఖామరావన
వనజనాభ రమేశ కనదుదార

గీ॥ దారకాలుభజన కుర్సభోరుహీం
వీరపరివార పరిభృతి మేరుధీర
భువనపరిపాల అలువాల పురవిలోల
విగత భవపాశ లక్ష్మీశ వేంకటేశ ॥౧॥

సీ॥ మందహాస ముఖారవింద నంద కుమార
మారకోటి ప్రభాకార రుచిర
చిరతరైశ్వర్య సంచిత పుణ్యసంచార
చారు చామీకరాకార వసన
సనకసనందన స్తవనీయ గుణగుణ
గణనాథ జనక సంగతవిహార
హారకిరీట కేయూర భూషభుజ
వ్రజ సుందరీముఖ వనజమిత్ర

గీ॥ మిత్రబాంధవ సచివసమేతభాగ్య
భాగ్యదాయక రాధిక భాగధేయ ॥ భువన ॥౨॥

సీ॥ పక్షపాతము గలిగి పరిశీలనములేక
ధర్మబోధ లేకున్న దొరలు మొఱలు
పతి దైవముగనెంచి భావంబులోపల
మానముంచని యట్టి మగువ దిగువ
తన నేలువాని చింతనమెంచి ఋణమున
నరలేక చారనట్టి హయములయము
ఘనయశంబు గడించి కలిమియుండిన వాని
ఘాత్మతత్వహీనుని ధనము వనము.
గీ॥ గరుడకేతన నీ పాదకమల విమల
సారమెఱుగని మనుజుని చదువు మెదువు ॥ భువన ॥౩॥
సీ॥ జయ జయ శ్రీ మనోజ మకరందభృంగాయ
జయ జయ సన్మౌని సన్నుతాయ
జయ జయ ప్లవ చూడాకర విందాయ
జయ జయ గోపాల సహచరాయ
జయ జయ శ్రీ ధనుంజయ భక్త వరదాయ
జయ జయ సజ్జన శాన్వితాయ
జయ జయ గోపికజన చిత్త హారణాయ
జయ జయ రాధికా సంయుతాయ
గీ॥ జయ జయాశ్రిత జనపక్ష సంస్మరాయ
జయపోత సద్వేమ గతి సద్విగ్రహాయ ॥ భువన ॥౪॥
సీ॥ వసుధలో హరిపుర వంశ సంభవుడను
లక్ష్మణాగ్రిత సూను లక్షణుడను
ఘనతర ద్రావిడ శాఖా ప్రశస్తనుడ
వర్ణింప హరిదాస వర్తనుడ
పరతంత్రి యజ్ఞాన పరతంత్రి హృదయుండ
శ్రీ కొండవేక రామాయణాన
కృతులలో నెంచి సద్భక్తిజాల భవనీయ
నామాంకితముగ నిర్ణయము జేసి
గీ॥ సీసశతకంబు రచియింప జేరినాను
రామకవి సన్నుతించిన రమ్య చరిత
భువన పరిపాల అలువాలపురనిలోల
విగత భవపాశ లక్ష్మీశ వేంకటేశ ॥౫॥

(సిద్దిపేట ఆంధ్రసారస్వతపరిషత్తు శాఖ కార్యదర్శి గారగు, శ్రీ వేంకట రామయ్యగారి సేకరణనుండి)

హైదరాబాదు ప్రభుత్వ వ్యవసాయశాఖ

కఱ్ఱ పెండలముయొక్క సేద్యము

కఱ్ఱ పెండలమును టేపియోకా యనికూడ నందురు. దానిని మలబారుకోస్తాలో విరివిగా సాగుచేసెదరు. అనుకూలపరిస్థితులందు ఎకరా ఒక సీజనులో గడ్డల యుత్పత్తి ౪౦౦ నుండి ౫౫౦ మణుగులవరకుండును.

కఱ్ఱ పెండలము హైదరాబాదులో చాలకాలము నుండి సాగుచేయబడుచున్నది. కాని ప్రత్యేక శ్రద్ధగల కొందరు మాత్రమే తమ పెరటిలో అక్కడక్కడగా వేయుచున్నారు. ఇంతవరకు నీటిపారుదలగల అన్నిచోట్ల సరిగా బాగుగా పెరుగగలదని యనుభవమువలన తెలియుచున్నది. నీరు లభ్యమైనచో దాని సాగు సంవత్సరము పొడుగునా చేయవచ్చును.

నీరు నిలవ యుండిపోవనట్టి యేరకమైన భూమిలోనైనను కఱ్ఱ పెండలమును వేయవచ్చును. భూమి నొక యడుగులోతువరకు దున్నవలెను, లేదా త్రవ్వవలెను. తదుపరి చిన్నమళ్ళను, నీటికాలువలను చేయవలెను. ఈమళ్ళు వంగ, గోబిపువ్వు మొదలగు కూరమొక్కలకు చేయు మళ్ళవలె నుండవచ్చును. ఒక్కొక్క చాలుకు మధ్య ౩—౪ అడుగుల దూరమును, చాలులో నొక్కొక్క మొక్కకు మధ్య ౩—౪ అడుగుల దూరమును యుండవలెను. సాధారణ భూములలో మొక్క మొక్కకు ౩ అడుగుల దూరముమాత్రమే చాలును. కాని సారవంతమైన భూములలో ఆకు లెక్కువగా కలుగునుగాన ౪ అడుగుల దూరముండవలెను. కఱ్ఱపెండల కొమ్మతునకలను నిలువుమార్గమున మళ్ళలో నాటి, అవి చిగిర్చి మొక్కలైన ఒకటిన్నర నెలకు మొక్కచుట్టూ మట్టి చేర్చవలెను. అనగా మొక్కల చాళ్లు గట్లుగానై వాటిమధ్య కాలువలేర్పడును. లేదా భూమిని గట్లుగాను కాలువలగాను చేసి, కాలువలలో తునకలనాటి తదుపరి తునకలు చిగిర్చినప్పుడు గట్లను చెరిపి, ఆ మట్టిని మొక్కలవైపు చేర్చవచ్చును. ఎకరానికి సుమారు ఆరనిమిదివేల తునకలు నాటుటకై కావలసియుండును. గమనింపదగిన యొక ముఖ్య విషయమేమన దొడ్డియెరువుగాని కంపోస్టుగాని పొలానికి సగినంత వేసి మట్టి వదులుగా నుండునటు చేయవలెను. అందువలన గడ్డలను త్రవ్వుటలో సులభమగును.

ఎరువు:—కఱ్ఱపెండలమునకు దొడ్డియెరువు, కంపోస్టు మొదలగు సేంద్రియపు యెరువులు, యుత్తమముగానుండును. బాగా బూదిద వేసినచో మంచి ఫలితమునిచ్చును. ఎకరానికి సుమారు ౨౦ బండ్ల దొడ్డియెరువుగాని, కంపోస్టుగాని, యవసరమగును.

నాటుట:—కఱ్ఱపెండల కొమ్మతునకలను చెఱుకునరుకవలె నాటుటకై తయారుచేయవలెను. మూడు, నాలుగు గణుపులు గల కెంపులుగల సుమారు తొమ్మిదంగుళముల పొడుగుగల కొమ్మ తునకలను, భూమిలో నిలువుగా నొకటి రెండంగుళములలోతు గ్రుచ్చవలెను. తునకల నెక్కువలోతు నాటినచో కోతసమయమప్పుడు యిబ్బందికలుగును. జూన్ నెలలో వర్షారంభమగును గాన తునకల నాటుటకది యుత్తమ తరుణమైయున్నది.

భూమియొక్క స్థితిననుసరించి కలుపుపర్యాయములు కలుపుతీయుట. కలుపుపర్యాయములు మట్టి చెక్కుట యవసరమగును. నాటిన ఒకటిన్నర నెలల పిమ్మట మొదటిసారి కలుపు, తదుపరి రెండు నెలల పిమ్మట రెండవసారి కలుపు తీయవలసియుండును.

నీరుకట్టుట:—వర్షాకాలము గడచినపిమ్మట తునకల నాటినచో, నాటినవెంటనే యొకసారి, వారము రోజుల తరువాత మరొకసారి నీరు కట్టవలెను. తదుపరి యొకటిన్నర నెలకు మూడవసారి నీరుకట్టవలెను. అటు పిమ్మట భూమి, వాతావరణస్థితుల ననుసరించి మూడు నాలుగు వారముల వ్యవధిలో నీరు కట్టుచుండవలెను.

పంటకోత:—కొమ్మతునకల నాటిన ఆరు, ఏడు మాసములకు గడ్డలు కోతకువచ్చును. వాటి నప్పుడప్పుడు కోయక భూమిలో ౧౨ నెలలవరకు నిలవయుండనివ్వవచ్చును. వదులుగానుండు భూమిలో పూర్తి మొక్కను చేతితో మెల్లగా పైకి లాగి గడ్డలు కోయవచ్చును. గట్టిభూమిలో మొక్క చుట్టూ త్రవ్వి వేరుగడ్డలకు దెబ్బ తగులకుండా బహు జాగ్రత్తగ పైకి తీయవలెను. గడ్డలకు దెబ్బతగిలినచో నవి త్వరలో చెడిపోవును. గడ్డలను త్రవ్విన వారము రోజులలోగా వాటిని తినుటకై యుపయోగించవలెను.

కర్రి పెండలం వాడేపద్ధతులు

కర్రిపెండల మనేది ఒక గడ్డ. దానిని వివిధ ఆహార పదార్థములుగా తయారుచేసి బియ్యానికి బదులుగా వాడవచ్చును. కర్రిపెండలంతో రుచికరములైన తిను బండారములను చేయవచ్చును.

భోజన అనుపానములలో కర్రిపెండలం మసాలా కూర బాగా వుంటుంది. ఆ కూరను తయారుచేసే విధానం యిలాగు ఉంటుంది. అరపౌను కర్రిపెండలం గడ్డలను తీసుకొని పొట్టుతీసి చిన్నచిన్న ముక్కలుగా కోయవలెను. వాటిని ఉడికించి వార్చి, వేగించిన ధనియాలపొడి, మిరపకాయలు, గరంమసాలా, పసుపు, ఉప్పు వీటిని ఆ ముక్కలతో కలుపవలెను. కొబ్బరిను దంచి తీసిన పాలలో వేడి నీరు కలిపి ఆ పాలను పెండలం ముక్కలతో కలిపి నీరు యిగిరే దాకా నిప్పుపై ఉంచి ముక్కలు మెత్తగా కాగానే కూరను దించి వెంటనే దానిలో చిక్కని కొబ్బరి పాలు ఒకగిన్నెడు కలుపవలెను. ఇప్పుడు ఆ కూర సాధారణ మాంసపు కూరవలెనే వుండును. సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలను, ఆవాలను, కరివేపాకును, కొత్తిమిరి వగైరా ఆకు కూరలను ఆ కూర ముక్కలతో కలిపి పోపు చేయవలెను.


కర్రపెండలం ముక్కలు ఉప్పేరి, చిప్సుగా తయారు చేసినయెడల రుచికరంగా కరకరలాడుతూ తేనీటి ఫలహారమునకు బాగుండును. వాటిని చిన్నగానూ పలుచగానూ తరిగి నేతితోగాని, నూనెతోగాని వేగించి ఉప్పు, మిరపపొడి తగినంత కలిపి రుచికరంగా తయారు చేయవలెను.

దీనిని తయారు చేసే మరియొక్క పద్ధతి యేమంటే ఆ ఉప్పేరి ముక్కలను వేగించుటకన్నా ముందు సగం ఉడికించవలెను. తాజాగా తరిగిన ముక్కలను నీటిలో ఉడికించి కడిగి ఎండలో యెండపెట్టవలెను. సగం ఉడికి యెండిన యీ ముక్కలను నేతిలోగాని, మంచినూనెలో గాని వేగించి తగినంత ఉప్పు కారం కలుపవలెను. సగం ఉడికించి యెండించిన ముక్కలు చాలా కాలంవరకు నిలువ వుంచుకోవచ్చును. అవసరమున్నప్పుడల్లా వేగించి ఉప్పుకారం కలిపి తిన వచ్చును.

కర్రిపెండలాన్ని పిండిచేసి ఎప్పటికైనా వాడు కోవడానికి నిలువ ఉంచుకోవచ్చును. ఆ పద్ధతి యేమంటే కర్రిపెండలాన్ని రూపాయి వెడల్పులో సన్నగా తరిగి కడిగి [illegible] పైగా నీటిలో నాన పెట్టి తీసి బాగా [illegible] ఎండేదాకా రెండుమూడు రోజులు ఎండబెట్టి దంచి నూక, పొట్టు, నార పొయ్యేలాగు జల్లించి ఆ పిండిని నిలువ చేసుకో వలెను.

ఈ పిండిని బియ్యపు పిండితో గాని గోధుమ పిండితో గాని దానికి పావు భాగం దాదాపు కలిపి రొట్టెగాని, చపాతీ గాని యింకా యితర తిను బండారములు గాని చేసుకో వచ్చును.

—: —



వ్యవసాయాభివృద్ధికై జపాను కృషి

★

నేడు జపానులో వ్యవసాయ విధానాలను గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకోబడుతోంది. గత ద్వితీయ మహాయుద్ధంలో జపాను పూర్తిగా [illegible] తర్వాత [illegible] నిర్మాణ [illegible] జరిగింది. ప్రభుత్వం ఈ [illegible] అనుసరించగా [illegible] కొంటోంది.

ఈ విద్యావకాశాలు [illegible] తమ [illegible] పూర్తి చేసుకొని [illegible] మంది వ్యవసాయ [illegible] వెళ్ళిపోతారు.

జపానులో 2,[illegible] [illegible] ఉండదు. [illegible] ఎరువు మొదలైనవి వాడి ఎక్కువ [illegible] పండిస్తున్నారు. [illegible] అన్ని [illegible] ఆ [illegible] కలవు [illegible] పరిగణిస్తాయి.

[illegible] ఎరువును పాయిఖానా, ఆకులు [illegible] మొదలైన వాటిని గోతుల్లో వేసి [illegible] తయారుచేసి ఆ [illegible] ఎరువుగా వాడతారు.

జపానులో వ్యవసాయానికి సంబంధించిన యంత్ర నిర్మాణంలో కూడా [illegible] మార్పులు వచ్చాయి. తేలికగా [illegible] చేసే [illegible] యంత్రాలను [illegible] జపానువారు [illegible] చేసే పనికి [illegible] యంత్రాల వల్లనే [illegible] జరుగుతూ [illegible].

జపాను [illegible] పని చేయడ[illegible] [illegible] నిపుణులు [illegible] ఎక్కువ [illegible] తక్కువ [illegible] వస్తువును [illegible].

జపానువారు [illegible] వస్తువులు వాడి [illegible] మంచివి [illegible] ఎగుమతి చేస్తారు. [illegible] వస్తువు [illegible] విక్రయించకపో[illegible] [illegible] లోని ఏ [illegible] మంచివస్తువు[illegible] [illegible] చేయగలమని వా[illegible] విశ్వాసము.

[illegible] మార్పు [illegible] ఇండియ[illegible] [illegible] మేలు చేకూరుతుంది.

[ఇటీవలనే జపాను నుండి వచ్చిన [illegible] ఇచ్చిన [illegible]]

“సంఘము” పత్రిక సౌజన్యముతో—

కవి!



ఆలాపింతువు భర్మ హర్మ్యములఁ ఊరేగింపుగాంచు రాజాంగనా
కేళీ సద్మవనాంత పుష్పగత భృంగీ చారుశృంగార మ
[illegible] మృదుస్వనోద్గత నవస్వరకాంత మధుగానముల్;
[illegible] మోము [illegible] గూర్చుండి ఎల్లప్పుడున్ -1

[illegible] కామినీ సుమమ్ములను ప్రభాతశ్రీ హసితమ్మయీ
భ్రష్ట [illegible] నిహాలా [illegible] ద్యుతి వ్యా[illegible]లఘూ
[illegible] దాయక గోష్ఠీ రసరమ్యముల్ దీపింప నోరూర్పగా
తాఁ జాకిల్పిన చేతు వాకిటికి [illegible] సాహిత్యతోన్ ! - 2

భాషాదేవిని [illegible] తెల్పఁ [illegible] యాగా తత్కాల
శ్రీ [illegible] వ్యాఖ్యాంబ నిష్ప్రభ [illegible]
[illegible] నీయుంటన్ వసించున్ [illegible]
దోషంబేమి ? [illegible] గలుగుంచే [illegible] పెనుండగన్ - 3

శిబికలు లేవు, సంపదల చిహ్నలు లేవధికార ముద్రగా
ప్రబలము లేదు, వా[illegible] ఫలమ్ములు లేదు [illegible] ప్రమోదమున్
[illegible] సత్కవిత్వమే
యు[illegible] ఏది దీనికి [illegible] ! -4

నీదు [illegible] కవిత్వము [illegible]
[illegible] కవిత్వము [illegible]
నీదు [illegible] కవిత [illegible] సుఖము
[illegible] కవిత్వమ్ము [illegible] - 5

శ్రీ పైఁడిమఱ్ఱి వెంకటసుబ్బారావు.

అద్భుత ప్రేమ అందని లేమ!

రచన: శ్రీ రాచవీర దేవర



నల్లగొండ మండలాంతర్గతమై మేఖలమును ధరించిన సుందర నారీరత్నము వలె ప్రకాశించును దట్టమైన ఉన్నత తాటివృక్షములతోను, ఉపవన తటాకములతోను వొప్పియున్న పల్లెసీమ యొకటి. అందు కాలపరిస్థితుల ననుసరించి కొంబోలు ఒక జమీందారు ప్రజా సేవకై వేలాదిరూప్యములను వ్యయపరచి ప్రజల యారోగ్యమునకు ఔషధాలయమును నానా జ్ఞానాభివృద్ధికి వాచనాలయము, వ్యవసాయమునకు మూలమైన పశువుల యారోగ్యమునకు పశువైద్యశాల, బాలికా పాఠశాల, వయోజన రాత్రిపాఠశాల. వీటన్నిటికిని ఆశ్రయముగానుండుటకు సర్వోదయ ఆశ్రమము నొకదానిని స్థాపించినందున ఆ జమీందారునకు ధర్మకర్త యను బిరుదు ప్రాపించియుండెను. ఆశ్రమ నియమావళి ప్రకారము ఉదయము హరిజనసేవ. మధ్యాహ్నము సూత్రయజ్ఞము. సాయంత్రము దైవ ప్రార్థనాది కార్యక్రమములను [illegible] అచటి కార్యకర్తలు జరిపేవారు.

ఆ కార్యకర్తలలో ఒకరు ముఖ్యనాయకులు 'రాజ్యం'. వీరు సంస్కృతాంధ్ర కన్నడ హిందీ భాషా విద్యలందు ప్రావీణ్యతను సంపాదించి యోగ్యమైన సదాచార సంపన్నులుగలవారై యుండిరి. వీరి వయస్సు ౩౦. నవయవ్వనములో నిక్కి శోభాయమానమగు సుందర ముఖ కాంతి, కట్టుబట్టలు శరీరావయవముల పుష్టిగలిగి యుండిరి. శ్యామలవర్ణము, 'సత్యాయ మితభాషిణాం' అను సూత్రమునను సరించి, అవసరమైన మాటలనే ఇతరులతో నాడువారు. వీరు ఆశ్రమ నిత్య కార్యములలో ఉదయము (1) హరిజనసేవ, (2) ఆఫీసు పని, (3) సూత్రయజ్ఞము, (4) సాహిత్య పరీక్షల కోసగు విద్యార్థులకు పాఠములను చెప్పడము (5) గ్రంథాలయమును సరిచూచుకొనడము (6) దైవప్రార్థన చేయించడము. (7) రాత్రి వయోజనపాఠశాల నడిపించడము, 10—30గం॥ వరకు. తిరిగి తెల్లవారుజామున 5గం॥లకు విద్యార్థులను నిద్రలేపి పాఠములను వల్లించడము. ఈ కార్యక్రమములు వీరి పాలిటివై యుండెడివి. వీటిని సక్రమముగా నడుపుచు వీరు క్రమేణా గ్రామ ప్రజల యనురాగ విశ్వాసములకు పాత్రులైయున్నారు. వీటికి వీరి సదాచరణమే కారణములు.

రాజ్యంగారు ఆశ్రమంలో సేవచేయడము మొదలు 3 మాసములు గడిచాయి. అంతలో బాలికా పాఠశాలను అక్కడ నడపడానికై కస్తూరిబా గ్రామసేవా కేంద్రమునుండి ఇద్దరు పంతులమ్మలు హైదరాబాదు నగరమునుండి పంపబడ్డారు. అందులో ఇద్దరు మాత్రము అక్కడనే నిలచిపోయారు. పాఠశాల ఆరంభమైంది. ఈ బడి పంతులమ్మలుండు ఇల్లు రాజ్యముగారుండు గృహమునకు ప్రక్కనే ఉంది.

ఈ ఇద్దరిలో పెద్దదాని పేరు పార్వతి. వయస్సు 35. శాంత స్వభావము గలది. చిన్న ప్రాయమునందే పతిని కోల్పోయినది. ఆనాటి శీలములతో అప్పటివరకు జీవనాన్ని సార్థకపరచినది. విద్య అంతంత మాత్రమైనను చదువను కొద్దిగ వచ్చును. కాని పోతల పోయడములో, కుట్టు పనిలో, నూలు బట్టలను అల్లుటలో (బనీండ్లు) చాలా నేర్పరి.

చిన్నదాని వయస్సు 19. అల్లరి పిల్లాను, ఏవో కారణము లేక ఇతరులతో సంభాషించడము. హడావిడిగ తిరగడము. తెలుగు, ఇంగ్లీషు, కొద్దిగా హిందీ కూడ నేర్చి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షాధ్యయనమును చక్కగా చేసియుండెను. బెజవాడలో కొద్ది రోజులుండి తే ఒక రెండు సంవత్సరములుండి వయోజన శ్రేణిని కూడ సాగియుండెను. లతాసదృశమైన దేహము స్వర్ణకాంతి గలది. రెండు జడలు వేసుకొని ముఖపద్మమును కప్పు రెండు భృంగముల బోలు కనీనికములు దానిమ్మ విత్తులంబోలు దంత పంక్తిలో కుడివైపున ప్రక్కన ఒక దంతము సరిజోడిగా ఉండె. ఒకసారి ఫాలమును సన్నని ఎఱ్ఱని తిలకముతోను ఒకసారి స్వస్తిక చిహ్నముతోను చంద్రాకారము వక్రముగాను త్రిశూలము మాదిరి గల తిలకము మరొకసారి అలంకరించేది. కన్నులకు కాటుకను, ముఖమునకు స్నో పౌడరు లేపించుకొని యుండేది. సినిమా నటీవ

కన్నులకు అందముగా అగుపడేది. బిగించి కట్టిన కుచములు. సన్నని నడుము, తాంబూలవర్ణము బోలు కరకమలములు గలిగి రోజుకో విచిత్రమైన దుస్తులను దాల్చి, కాలికి చెప్పులు వేసికొని, ఒకసారి డాక్టరు గారితో కాస్తా ఇంగ్లీషు ముక్కలతో మాట్లాడడము రాజ్యంతో నయవినయములతో నలోలుకు పలుకులతో పలుకరించి మాట్లాడడము, ఒకసారి కంపౌండరు గారితోను, మరోసారి పశు డాక్టరు గారితోను మృదువైన తెల్గుభాషలో మాట్లాడేది. ఈమె పేరు 'నిర్మల' పేరునకుప్రతికూలముగా చపల చేష్టలు. ఈమె సౌందర్యమును గ్రామ ప్రజలందరి హృదయములను కలత జేసెను. ఈమెయే మన కథా నాయికయగు 'నిర్మల'. ఆశ్రమనిబంధనములకు విరు సంబంధించిన వారగుటచే ఆశ్రమ కార్యకర్త యైన 'రాజ్యం'తో కల్సి సేవ నల్పేవారు: సోమరిగా తిరిగేవారు.

డాక్టరు గారు రాజ్యంపైన చాలా ప్రేమ. రాజ్యం చాలా మంచిదనీ; నాయి హాస్పటల్లో మంచి విజ్ఞానమును సంపాదించాడు. ఆచార శీలములు కూడ మంచివే యని పంతులమ్మలకు డాక్టరు గారిచ్చు చెప్పుడను పంతులమ్మలకు రాజ్యం పై చాలా విశ్వాసము కల్గినది.

కావుననే ధర్మకర్త గారు మరియు డాక్టరు గారి అజ్ఞానుసారము నిర్మల పాఠ్యాంశములు ప్రతిరోజు ఉదయము హరిజన సేవకే రాజ్యమును వెంబడించికొని హరిజనుల కడకేగి వారి గృహముల ఆవాల గోపాలుల పరిశుద్ధికై నయవినయముల బోధించడమే గాక హరిజనులు ఆలస్యముగా తమ పనిపాటలలో నిమగ్నులై ముఖప్రక్షాళన మానుకొని పోయినయెడ రాజ్యం తానే ముందుండి అనుకుని వారి మాలిన్యములకు విసుగు జెందక 'మీరు మొదలు ముఖప్రక్షాళనము జేసుకొని రండు. అంతదాక మీపనిముట్లను నేను చేయగలను' అని దండేవారి గోకళ్ళను చూసుకుని దంచడము, ఇక వారి బిడ్డలను పిలిచి ఇవ్వడము, తోక్కునూరే వారిని తొలగించి తాను నూర్చడము, చర్మములను పదను చేయుచున్నవారిని తొలగించి మొదలు ముఖప్రక్షాళనము చేసుకొని రండు అని భావినుండి నీరు తోడిఇవ్వడము: వారిబాలబాలికలను బళ్ళకు పంపడము, బాలబాలికలకు పండ్లు తనుగూర్చిబోధించడము, స్వతః వృత్తి పనిముట్లను తానే చేయుటచే రాజ్యముపై నిర్మలకు విశ్వాసము కుదిరి, అనురాగాంకురముకూడ అంకురించింది. ఈలాగే సూత్రయజ్ఞములోను, సాయంత్రము ప్రార్థనలోను, గాలిసవారిలోను డాక్టరు చంద్రశేఖరంతో పాటు రాజ్యంతో కల్సి వెళ్ళకు ఉపవనముల కరిగేవారు. ఒక్కొక్కసారి రాత్రి పాఠశాలలకు కూడా వచ్చేవి రాజ్యంతో కల్సి మాట్లాడి నిర్మల పార్వతి వెళ్ళిపోయేవారు.

ప్రతిరోజు ఉదయము లేవడముతోనే రాజ్యం యింటివారెవ్వరు అక్కడలేనందున స్వయముగా తన గదిని పరిశుద్ధి సమ్మార్జనములు చేసుకోవడము నీళ్ళు తెచ్చుకోవడము వంటకమును సిద్ధపరచుకోవడము తానే సరిచేర్చుకునేది. ఒకే నూతిలోని నీరు రాజ్యం పంతులమ్మలు వాడుకొనే గూడాను. ఈ బాధ్యతలన్నీ మీపైనా "అమ్మో" అని ఒకమారు నిట్టూర్పువదలింది నిర్మల. అపునండీఅన్నాడు రాజ్యము.

ఆశ్రమం పెకగదిలో రాజ్యంఆఫీసు. రెండు అద్దాలబీరువాలొకటి, మరొకటి అద్దాలులేనిబీరువా గ్రంధరాజములతో నిండియున్నవి. ఆగ్నేయకుర్చీలు టేబులు సామానులతో సంపంగా అమర్చియున్నవి. ఆరోజు ఒకనాడు నిర్మల రాజ్యంకూర్చొని ముందున్న [illegible] ఏమేమో వ్రాయుచున్నాడు. అంతలో చిరునవ్వుతో కళకళలాడె ముఖముగల మూర్తి ప్రవేశించింది నిర్మల. తాను నిరువానున్న అద్దంలో తనముఖమును చూచుకొంటు తలవెంట్రుకలను సరిచేసికొంటు నిలబడుతునవ్వింది. రాజ్యం ఒకసారి ముఖమెత్తిచూచి చిరునవ్వుతో "హా బాగున్నారులెండి. మీ సౌందర్యమునకేమి దేవి తముళ్లోని మోహినికే" అన్నాడు. "ఆఆ నిజంగా అలా అంటున్నారా." [illegible] అంది నిర్మల. అవునన్నాడు రాజ్యం.

'రాజ్యంతో పని వినాడు సాయంత్రం వస్తాను' అంది నిర్మల ఎందుకులే, అన్నాడు రాజ్యం. ప్రతిరోజు మధ్యాహ్నము నిర్మల [illegible] పాఠశాలతో పాటు రాజ్యంవసతికివచ్చి పుస్తకములను తీసుకొని వెళ్ళేది. ప్రతిరోజు ఉదయమో లేక సాయంత్రమో రాజ్యం దగ్గరకువచ్చి, మంచిగాతాగి లేక పుస్తకములను మార్చి వెళ్ళకపోదు. ఒకరోజు పాఠములు తప్పినను తప్పవచ్చునుకాని చిట్టనే మంచిస్నేహితాగి నిదే వెళ్ళదు నిర్మల.

ఉదయమొకనాడు నూతిలోనుండి కడవతో నీరు పైకి తేస్తూ ఉంది నిర్మల. రాజ్యం ముఖప్రక్షాళనస్నానములకై నూతిలోకి దిగుతూ "మెల్లగరండీ" అన్నాడు రాజ్యం. 'మీరేమెల్లగరండి' అంది. సరేమీకు భారముందికదా కాలుజారి నూతిలో......సరే మీరే మొదలుపడ్తారో నేనేపడ్తానో చూద్దాము, అని వక్రో

క్తి గానుడివింది. ఈ వచో కని రాజ్యం గ్రహించాడు.

నిర్మల, రాజ్యా [illegible] సమయమునవచ్చి "ఏమండీ నాకు ఈత నేర్పుతారా?" అంది. ఎందుకు నేర్పను అన్నాడు రాజ్యం. ఇలానే ఈత నేర్పుతుని ప్రతిరోజు విచారిస్తోంది. రాజ్యం లోకమునకు [illegible] మాపు వేరేభావికి తోడ్పడ్డి నేర్పుతానని దినాలు వాయిదా వేయుచుం సాగించాడు. నిర్మల ఒకసారి "నన్ను ఈదడానికి తోడ్పడతారా? లేదా?" అని మారాము పట్టింది. "జనాలు [illegible] నిర్మలా?" అన్నాడు రాజ్యం. ఏమంటే [illegible] జమిలికి [illegible] అని [illegible] జనాలు చెప్పింది నిర్మల. కాని [illegible].

ఒకరోజు సాయంత్రము [illegible] నిర్మల రాజ్యం గదికి వచ్చి [illegible] మాట్లాడిన పిదప "మీరు [illegible] నుంచి గుండెను [illegible] నుండి మన [illegible] సుఖజీవనము [illegible]. ఏమంటారు" అని [illegible] అన్నాడు రాజ్యం.

[illegible] పార్వతి రాజ్య నిర్మల [illegible] రాజ్యం [illegible] వెళ్ళి [illegible] సమీపమున నున్న [illegible] ముగా [illegible] కొత్తే [illegible] గిముతెన పద్యములను [illegible] చెప్పేవారు. [illegible] 'ఆహా పూతింపుప్ప' [illegible] నవమునావ్య [illegible] పస్త్యన్తి [illegible] అని [illegible] శ్లోకములను [illegible] విశదముగ [illegible] వ్యాఖ్యానముతో అందరు [illegible] వారు. నిర్మల [illegible] ఆ [illegible] రెండు [illegible] మును [illegible] లోని విరహ వేదనతో [illegible] శకుంతల [illegible] తిలో పడుండి [illegible] లేఖ [illegible] ముల అగుచుండె ఆ సందర్భమును తన మిత్రులనుండి తెల్పగా సిగ్గుతో అట్టి నిర్మల లేచి కూర్చుండినది.

ఆసమయమున ప్రక్క చేతో నుండి తెచ్చిన [illegible] కాయను అక్కడనే కాల్చి చుట్టు కూర్చుండి తిను సమయమున, పార్వతి, నిర్మల వివాహము ఇంతలో జరుగుతుందేమో అంది. [illegible] అన్నాడు. తల్లి గారు [illegible] అంది పార్వతి. "నిర్మల నీవు పెండ్లియాడే సుహృదయుడెవరు?" అను ప్రశ్న వారిలో బయలుదేరెను. "ఎవరైతేనేమి. నాకు చక్కగా [illegible] నాలును. నాకు జాతిమతములతో అక్కరలేదండి". అన్నది నిర్మల. "[illegible] పేరేమో తెల్పక, [illegible] చెప్పుచున్నావే? [illegible] విద్యార్థిని [illegible]" అని వేళాకోళముగ మాట్లాడ [illegible] ఆవిడను [illegible] "[illegible] మన [illegible] జాతి [illegible]". అంటే [illegible] ఇంకను [illegible] మాట "[illegible]" అన్నాడు రాజ్యం.

[illegible] సెలవులు వచ్చినందున రాజ్యం తన [illegible] ప్రక్కని [illegible] గొప్ప గొప్ప పంటలు [illegible]. [illegible] గదికి నిర్మల [illegible]. [illegible] తెలియదు. అలా [illegible]. ఎవరు చూచిచూచి [illegible]. [illegible] ఆ [illegible] ఆ [illegible] [illegible] ప్రక్కన ఒక [illegible] ([illegible]) [illegible] విచ్చే [illegible]. ఒకసారి [illegible] రాజ్యంను కిటికీలో నుండి [illegible] 'ఏమి చేయుచున్నారు' అంది. [illegible] చేయుచున్నాను అన్నాడు. '[illegible] మా ఇంటికి [illegible] ఎవరైనా...అన్నాడు' [illegible] నిర్మల. నేను [illegible] సీతాఫల పండ్లను [illegible], ఎవరు చూచినను [illegible] రాలేదు అన్నాడు రాజ్యం [illegible], పండ్లను [illegible] అని [illegible] ముఖపద్మ [illegible] వేయుచు. [illegible] ఎటు [illegible] అడిగి '[illegible]. తప్పకుండ వచ్చెదను' అని నూతికి వెళ్ళి [illegible] తీసుకొని. సినిమా పాటలను [illegible] పాడుకొనుచు, [illegible] అక్కడక్కడ [illegible]. రాజ్యం [illegible] ఆవిడ వలపు [illegible] చూస్తు ఆనందించాడు. (సశేషం)

వార్తలు - విశేషాలు

సహకారపద్ధతిపైన కుటీర పరిశ్రమలు

హైదరాబాదు ప్రభుత్వము హైదరాబాదు సికింద్రాబాద్ నగరాలలో సహకారపద్ధతిపైన కుటీర పరిశ్రమలు స్థాపించాలె అనేవిషయముపై నుంచి ఆలోచనలు చేయుచున్నది. కుట్టు, పనిముట్లు, లుంగీలు, శేపులు, నవారు, తాళ్ళుపేనుట, అల్లికపురుషులు [illegible] ములతో వస్తువులచేయుట, వడ్రంగము, చేతితో తయారుచేసే కాగితము, ఈ ఆరుపరిశ్రమలు మొట్టమొదట పంచవర్షప్రణాళిక క్రింద ఎన్నుకోబడ్డాయి.

ఈ పరిశ్రమలన్నీ ఒకేసంఘమునకు సంబంధించి యుంటవి. మొదట పరిశ్రమలు సంఘసభ్యుల ఇండ్లలోనే నెలకొల్పబడి పనులు ఆరంభము కాగలవు. వీటి కన్నిటికి ఒక కేంద్ర కార్యాలయము కూడ గలదు. అన్ని పరిశ్రమల చేతిపనులవారికి ఇచటినుండే ముడిసరుకులు అందజేయబడుతాయి. సరుకులుకూడ అచటనే నిలువయుంచబడుతాయి. ప్రభుత్వమునుండే మంచిసరకులు తయారుచేయుటకు అవసరము వచ్చినప్పుడు నిపుణులైన పనివారలను పంపించి పనులు చేయించుటకుగాను సెంట్రల్ వేరు హౌసు కార్యాలయము కేంద్రంగా యుండగలదు. ప్రస్తుతము హైదరాబాదు చర్మకారులసంఘము, ఇనుప పనివారి సంఘము, సెంట్రలు వేరుహౌసులో పనిచేయుచున్నవి. ఇప్పుడు [illegible] మంది పనివారలు పనిచేస్తున్నారు. 100 జోళ్లు తయారుచేసినారు.

ప్రాథమిక పాఠశాలల యేర్పాట్లు

హైదరాబాదు ప్రభుత్వ విద్యాశాఖ వారు పాత పాఠశాలల బాగు పరచుటకు- కొత్త పాఠశాలలను యేర్పాటు చేయుటకు గాను అనుమతి యిచ్చినారు. వరంగలు జిల్లాలో పాత పాఠశాలలను సవరణకు తెచ్చినారు. కొత్త పాఠశాలలను యేర్పాటు చేసినారు. మహబూబాబాదు బాలికల పాఠశాల, ఖమ్మం; యమునగండ్ల ఇది మహబూబ్ నగరం జిల్లాలోనున్నది. గుల్బర్గాజిల్లా మహాగాం బాలుర పాఠశాలలను కేంద్ర పాఠశాలలుగా మార్చినారు.

వరంగలు జిల్లా పాల్వంచ, తిరుమలగిరి బిదరుహాలి ఖేడు బాలుర పాఠశాలలను సవరణకుతీసికవచ్చినారు.

బీడు జిల్లా మోమినాబాదులోను నిజామాబాదు జిల్లా జంగంపల్లిలోను ప్రాథమిక పాఠశాలలను బేసికు పాఠశాలలుగా మార్చినారు. ఉస్మానాబాదు జిల్లా కల్లంబులో రెండు బాలిక పాఠశాలలను ఏకం చేసినారు. జమిస్తానుపూరు ముషీరాబాదులో గూడ బాలికా పాఠశాలలు రెండుగా యుండి ఏకము చేయబడినవి. వరంగలు జిల్లా నర్సంపేటలో పర్భణీ జిల్లా పూర్ణాలో క్రొత్త పాఠశాలలు స్థాపించుటకు అనుమతి యొసగబడినది.

100 ప్రయోజనపాఠశాలలను ప్రభుత్వము క్రొత్తగా స్థాపించినది. నూరు పాఠశాలలు గత సంవత్సరము తెరువబడినవి. 15 ప్రయోజన పాఠశాలలకు గ్రాంట్లు దొరికినవి.

[మెదకుజిల్లాలో ఏమిజరుగుచున్నదో తెలియదు. విద్యావిధాన కృషి ఫలభాగ్యము మెదకు జిల్లాకు లేదేమో. సంపాదకుడు.]

శ్రీకృష్ణకుమారిగారి 5000 ఎకరముల భూదానము

హైదరాబాదు [illegible] [illegible]. కే, మహారాజా కిషన్ ప్రసాదుగారు దానకర్ణుడని మహాదాతయని పేరు గాంచియుండెను. నిరంతరము దానముచేయు కుడి చేయి కిషన్ ప్రసాదుగారు చనిపోయినపిమ్మట దహన కాలమున దహింపబడక యట్లేయుండెనని హైదరాబాదలో యం[illegible] వాడుకొనిరి. అట్టి మహాదాత కుమార్తె శ్రీమతి కృష్ణకుమారి ఆచార్య వినోబాభావే గారికి మద్రాసు రాష్ట్రములో తనకున్న 10,000 యకరాలలో సగముభాగము భూ[illegible]క్రింద ఇచ్చినట్లు తెలియుచున్నది.

సూర్యకిరణములచే వంట వండుట

మన భారతీయ శాస్త్రవేత్తలు సూర్యకిరణముల చేత వంటచేయు విధానము ఇటీవలనే కనిపెట్టినారు.

సూర్యకిరణములచేత వంటచేయు కార్యమున యుక్తి ప్రశస్తగాంచినారు. భారత ప్రధాని శ్రీ నెహ్రూగారు గూడ ఈవంట తాను భుజించినట్లు కాశీలో జరిగిన సమావేశమునందు ప్రశంసిస్తు తెలిపినారు.

30 జనవరి గాంధీజీ స్మారకదినము

మెదకుజిల్లా సంగారెడ్డి ప్రాంతములు మంజీరానది గాంధిఘాట్ స్నానాంతరము సాయంత్రము సభా మందిరమున శ్రీ పరమేశ్వరాముసింగుగారి అధ్యక్ష్యమున పూజ్య బాపూజీగారి స్మారకసభ గావించిరి. శ్రీ సోమల్లయ్య, దేవిప్రసాద్, శ్యామసుందరరావు, జనద రాజా బసప్ప, కృష్ణమాచార్యులు, కాంగ్రెసు జిల్లా అధ్యక్షులు ఉపన్యాసములు గావించిరి. గోల మల్లయ్య గారి రఘుపతిరాఘవరాజారాం అను భజనతో సభా ప్రారంభమున సమావేశానంతరమున సర్వులు భక్తి గానమున మునిగినట్లు పాడిరి.

మెదకు జిల్లా పరిషత్తు శాఖా కార్యకర్తల సమ్మేళనము

జిల్లా విద్యాశాఖాధికారిచే విడుదల

జోగిపేట, ...

మెదకు జిల్లా సారస్వత పరిషత్తు శాఖా కార్యకర్తలు 22-1-56 న జరిగిన జోగిపేటలో సమావేశమై చేసిన తీర్మానముల సారాంశము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

“ఈ ప్రజా ప్రభుత్వ కాలములో ప్రతి గ్రామమున లోను విద్యాభివృద్ధి ప్రాంతీయభాష, అనగా మాతృ భాషకు ప్రాముఖ్యత కలుగుటకై ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పుటకును, ఆయా పాఠశాలలో ఆయా ప్రాంతీయ భాషలో అనుభవము గల ఉపాధ్యాయులను తగినంత మందిని నియమించుటకును బాలబాలికా పాఠశాలలలో ఆంధ్ర సారస్వత పరిషత్తు యొక్క ప్రాథమిక, ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారిని ఉపాధ్యాయులుగా తీసుకొనుటకును ఏర్పాటు చేయ ప్రభుత్వము వారిని కోరడమైనది.

నేటి ప్రజాస్వామ్య పద్ధతిలో వయోజనుల విద్యకు ప్రాముఖ్యమున్నది. కావున అట్టివారి విద్యాభివృద్ధికై పాటుపడుచున్న ఆంధ్ర సారస్వత పరిషత్తు సంస్థకు ఆర్థిక సహాయము ప్రభుత్వమువారు గావించుటకును ఈ వయోజన విద్యకై పాటు పడుచున్న ఈ పరిషత్తు యొక్క కార్యకర్తలకు, జిల్లా విద్యాశాఖాధికారులు తగు సానుభూతి, సహకారములు చూపుటకు విద్యాశాఖవారు తమ అధికారులకు తగు సూచనలను పంపుటకు ప్రభుత్వము వారిని కోరడమైనది.

మెదకుజిల్లా విద్యాధికారి జిల్లా విద్యా విషయములోను ప్రాంతీయ భాషాభివృద్ధికిని ఉపాధ్యాయ నియామకములను గురించియు, న్యాయదూరములైన నిర్ణయములు కావించినందున వారిని ఈ స్థలమునుండి వెంటనే మార్పు చేయుటకు ప్రభుత్వమువారిని కోరడమైనది.

ఆంధ్ర సారస్వత పరిషత్తువారు ప్రాథమిక ప్రవేశికలలో సులభముగా కొన్ని గ్రంథములను పాఠ్యగ్రంథములుగా ఏర్పాటుచేసి విశారద పరీక్షార్థులకు కలుగు ప్రయాసమును తొలగింతురని కేంద్ర సారస్వత పరిషత్తును కోరడమైనది.

మెదకు జిల్లాలోని పరిషత్తు యొక్క శాఖలు విరివిగా నెలకొల్పుటకు గాను తగిన కృషి జరుపవలెనని నిర్ణయించడమైనది.



గ్రంథ పరిచయము

పల్లెటూరి పతనాలయము - సమీక్షలు



వైం గరీబ్ హుం

★

గ్రంథకర్త శ్రీ ఖిలాయమూర్తి. వైంగరీబ్ హుం ఉపన్యాసములను శ్రీ గిడుగు మూర్తి తెలుగులోనికి అనువదించి ప్రకటించి నారు. ముస్లిములకు మాతృభాష తెలుగు రచనలు మాసపత్రికలో ప్రకటింపబడిన విషయములు పాఠకులకు విదితమే. మూర్తి గారికి తెలుగున రచన ప్రీతి మెండు. ఎంత నేర్పులదో ఉపన్యాసకర్త హృదయము చూపు చుండుట నేర్పున్నది. వైంగరీబ్ హుం నాలుగు పరిచ్ఛేదములతో వెలసిన గ్రంథ మున స్వాతంత్ర్య భారతప్రధాని పండిట్ నెహ్రూకు అంకితము గావింపబడినది. చదు వరుల హృదయ పరిపక్వత చేయ పూనుకొను నువదలి విషయములు అనుభవించి చూచిన అయ్యా సవిత్రవాదములు సోకినంత నే ప్రశ్న లు అనుసర్గ హృదయము కలిగిన వారు మండును - వైంగరీబ్ హుం యందలి ప్రప ంచక్షయు మానవాళి ఏకముగా ప్రపంచ సంబంధము గట్టించి విభజన, భయము, నిరాశ, దుఃఖములను మాపినారు. శాస్త్ర ంల, కష్టజీవుల బాధలు తీసివేసినారు. మూర్తిగారి స్నేహము నలిగి నశించు చుండిన కష్టజీవుల చూపశక్తులు ... గట్టి గుండె కలవరపెట్టుచుండును. కఠినగుండె వారికి కరగి పోయినట్టే కనుగొని పెట్టుచుండును.

పద్యరత్నాకరము

కవి:- శ్రీ అజ్మతుల్లాగారు

సులభోధకములగు నీతిపద్యములు నీతి విచిత్రమే నరిశోధనలో వ్రాసినారు. ఉపా ధ్యాయ యుక్తముగ విద్యను సార్థకము చేసి కొన్నారు. పద్యరత్నాకరము పిల్లలకు పెద్ద లకు నవ్యోపయోగమగు పాఠ్య గ్రంథము. మానవుని జీవితమును సరిదిద్దు కొను కొన్ని రహస్యములు సకవి మూర్పెట్టి పరమార్థములగు నీతిమార్గముల పద్యరూప మున అనుప్రవర్తనాత్మకముగా తెలియునట్లు రచించినారు.

తోడు

రచయిత:- శ్రీ వొర్వాడి నరసింహకవి

శీలావాయిదాలు.

కవి తన భావనలను వెలువరించినాడు. తమ్ముల కలము లోతున పద్యములు వ్రాసినాడు. కవి ఆధారము కష్టసుఖములతో సోదరభావ మ్మును యందలి విశ్వాసము విస్పష్టముగ తెలిగిన ప్రేమపూరిత హృదయము, తోడులో తొలకరి చున్నవి. తెలుగు పలుకుల పద్యసరళిని అవే దనలు అప్పటికప్పటికే వ్రాసి సాగిస్తూనే యుంటారు కవి.

ఒక రోజు (నాటిక)

రచన: కె. యల్. నరసింహారావు

వెల రు|| 1—0—0

గ్రంథకర్త శ్రీ శాలాంధ్రకు చిరపరిచయులు- 'ఆదర్శలోకాలు', 'గెలుపునీదే', 'తెలంగాణ తీరు తెన్నులు', వ్యాసాలు రచించి, పేరు, నేడు సారస్వత సేవచేస్తున్న పెక్కు ప్రముఖ పత్రికల అభినందనల్ని చూరగొన్నారు. తెలంగాణ వాడవాడల్లో వీరి అసంఖ్యాక సాంఘిక నాటికలన్నీ, ప్రదర్శింపబడి ప్రజల మన్ననల పొందుటే వీరి రచనల ప్రత్యేకత.

భావాలను స్పష్టీకరించుటలో యెక్కడా వెనుకంజ వేయలేదు. ఇందులో ముఖ్యపాత్రలు, ఇందిర, రాజా, పద్మాకర్. ఇందిర చదువుకున్న యువతి. రాజా చదువుకున్న యువకుడు. ఉభయులూ కళాప్రియులు. అభ్యుదయగాములు. అభ్యుదయానికి పాటుపడే రాజా, ఇందిరనుకూడా, సమానంగా చూస్తాడు. కానీ, సంఘానికి లొంగిపోయి, యిందిరను పరాభవిస్తాడు.

మచ్చుకు :—

పద్మా : ఏదీ పిచ్చి బొమ్మలు గీయడమూ, పాటలు పాడటమూ, మానెయ్యి?

రాజా : దానికీ, దీనికీ, ఉన్న సంబంధం?

ఇందిర : కళలకూ, వ్యక్తికీ ఉన్న బంధం.

రాజా : ఈ కళలనీ, బంధాలనీ చెప్పి అనవసరంగా మోసం చేయడానికి ప్రయత్నించకండి.

ఇందిర : "ఆరోజుల్లో, అదే శైలనీ, యిదే అసలైన ప్రపంచమనీ తెల్పుకొని, యీదారి త్రొక్కావు. అదియిప్పుడు మరచినట్లున్నావు."

ఇట్లా గ్రంథకర్త ప్రపంచములో, వ్యక్తికి ఏది అవసరమో, ఏదనవసరమో ఎంత చక్కగా తేల్చి ఋజువుచేసంగా చెప్పాడో చూడండి.

పద్మా : అర్థంలేని సిగ్గూ బిడియాలకు విలువలిచ్చి నా జీవితాన్ని, కలత పెట్టుకో దలచుకో లేదు.

రాజా : మనిషికి సిగ్గు-బిడియాలు లేకపోతే యింకెందుకూ?

పద్మా : "ఎందుకేమిటి. హాయిగా బ్రతకడానికి కావలసింది, ప్రీతి నియమాలుగాని సిగ్గు బిడియాలు కావు."

ఈ విధంగా కొన్ని కొన్ని సన్నివేశాలున్నాయి. అభ్యుదయకాముకులంతా, ప్రగతి పురోగమిస్తున్నప్పటికీ. 'సంఘం', అనే పెనుభూతానికి, ఒక్కొక్క పర్యాయం లొంగిపోతున్నారని. అటువంటి వేదనను సాధ్యమైనంతవరకు దగ్గరకు రాకుండా చేయాల్ననీ రచయిత ముఖ్య ఉద్దేశము.

సామాన్య మానవులకు సైతం అవగాహన అయ్యే. శైలి, భావాలు.

చక్కని ప్రింటు. ముఖ్యంగా ఆయువతి ఆత్మహత్య చేసుకో బోతున్నట్లు. కనులకు చూపెట్టున్న పాటలు వ్యాసాలతో దృశ్యమానంగావుంది.

ఇటువంటివే శ్రీ కె. యల్. నరసింహారావు గారు యింకా కొన్ని నూతనంగా రచియించి సనాతనాచార ప్రపంచానికి అందజేసి, సిద్ధహస్తులగుదురని నమ్ముచున్నాము.

ఈ పుస్తకం ప్రతివారు చదువతగిందిగాడం!

దొరుకు చోటు :—

రెడ్డి హాస్టల్, సంగీత సమితి.
హైద్రాబాద్—దక్షిణ.

పత్రికా స్వీకారము

సుజాత

సచిత్రసారస్వత మాసపత్రిక

సంపాదకులు:— శ్రీ గడియారము రామకృష్ణ శర్మ గారు.

ఆంధ్ర సారస్వత పరిషత్ కార్యాలయము, రాంకోటి- హైదరాబాదు-దక్షిణ.

14 మాసములనుండి సచిత్ర సాహిత్య శిలలో నొప్పి యుత్తమ వ్యాసరాజముతో శోభిల్లు సుజాత ఖర పుష్య సంచిక సరల వెలువడి పాఠకలోకము: కంతయు తృప్తిపరచినది. మూడు మాసములనుండి సుజాత యాగిపోవుట శర్మగారు సంపాదకీయములోనే విజ్ఞప్తిజేసి కొన్నారు. మశూచిక వ్యాధివలన శర్మగారి పుత్రపుత్రికా వియోగమునకు మేము చింతించుచు, అనారోగ్యమున జ్వరపీడనతో బాధపడిన శర్మగారికి సరియైన యారోగ్యము గలుగు గాత యని; సుజాతకు యెట్టి యరిష్టములు పొడచూపకుండు గాతయని కోరుచున్నాము. ఖర పుష్య సంచిక యుత్తమ సాహిత్య వ్యాస రాజములతోడను, రాజకీయవ్యాసరాజములతోడను సంక్షిప్త క్యాలెండరు చిత్రములో నొప్పియున్నది.



పల్లెటూరు పత్రిక

సంపాదకుడు: దేవీ ప్రసాద్

సంయుక్త సంపాదకుడు: రాంచంద్రారెడ్డి



పోషకులు

శ్రీయుత [illegible]

,, [illegible]



అభిమానులు

శ్రీయుత [illegible]

,, [illegible] ,, ,,

,, [illegible]

,, [illegible]

,, [illegible]

,, [illegible] ,, ,,

,, [illegible] ,, ,,

,, [illegible] రైతు సంఘం [illegible]

Edited & Published by Deviprasad, Sangareddy, Printed at Neta Printing Press, Rajamohalla, Hyderabad-Dn.